


ఆదివారం, 14 డిసెంబర్ 2025

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 12


# గుమ్మగట్టలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- ఎమ్మెల్యే కాలవ



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండల కేంద్రం, తాళ్ళకేర ప్రాంతాల్లో శనివారం ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకేర గ్రామంలో నూతన పి. హెచ్. సెంటర్ నిర్మాణానికి, తాళ్లకేర నుండి తిమ్మలాపురం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గుమ్మఘట్ట మండల కేంద్రంలో మండల రిసెర్చ్ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని ఆరోపించారు. రూ.10 లక్షల కోట్లపైగా ఆర్థిక భారాన్ని రాష్ట్రంపై మోపారని ధ్వజమెత్తారు. అత్యంత వెనుకబడిన గుమ్మగట్ట మండలంలో... బీటీపీ కాకుండా దాదాపు రూ.17కోట్ల విలువైన రహదారులు, భవనాలకు నిధులు మంజూరు చేయించామన్నారు. ఇందులో సిమెంట్, తారు రోడ్లు, మురుగునీటి కాలువలు, భవనాలతో పాటు గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు అత్యధికమైన ప్రాధాన్యమిస్తూనట్లు తెలిపారు. గ్రామాల్లో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తాళ్లకెరలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు, గుమ్మగట్టలో మండల రిసోర్స్ సెంటర్కి శనివారం శంకుస్థాపన చేశామన్నారు. తాళ్లకేర గ్రామంలోనే రూ.3.50కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూన్నామన్నారు. మొదట రూ.1.40కోట్లతో రోడ్ మంజూరు చేయించామన్నారు. అధికారుల సూచన మేరకు అదే పనిని రూ.50లక్షలుగా విడదీసి మళ్ళీ మంజూరు చేసుకొన్నామనీ వివరించారు. రూ.1.94కోట్లతో హాస్పిటల్, రూ.17.5లక్షలతో వెల్నెస్ సెంటర కడుతున్నట్లు చెప్పారు. ఇదివరకే తాళ్లకెర, కోనాపురంలో సీసీ రోడ్ వేశారని తాజాగా మరో తీం.27.50 లక్షలతో కొత్త సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రజలు మెచ్చిన, నచ్చిన మంచి పరిపాలన ఇస్తున్న చంద్రబాబు నాయుడు కూటమే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

### రెండేళ్లలో పాఠశాల భవనం నిర్మిస్తాం..

గుమ్మగట్ట వద్ద ప్రత్యేక భవనాన్ని నిర్మించి అందరికి అక్కడ వసతి ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నామని గుమ్మగట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలవ సన్నన్న, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, ఎమ్మార్వో రజక్ వలి, ఎంపీడీవో వి జయరాములు, ఆర్ ఐ రామాంజనేయులు, ఎంఈఓ, తాళ్ళచెర గ్రామ కమిటీ అధ్యక్షులు బెస్త శ్రీరాములు,మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, బేలోడు సంజీవ ,సర్పంచ్ విజయ లక్ష్మి, నాగరాజు, పోట్ల రవి, సదాశివ , కే పీ కుంట రాముడు, చిన్ని కృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






### లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన

# ఏపీ హైకోర్టు జడ్జ్

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి తూటా చంద్ర ధన శేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు హైకోర్టు న్యాయమూర్తికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాల చరిత్రను తెలుసుకున్నారు. దుర్గాదేవి,వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో హైకోర్టు న్యాయమూర్తిని ఘనంగా సత్కరించారు. ఆయన వెంట ఏ డీజే కం పల్లె శైలజ, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఎస్సై నరేంద్ర తదితరులు ఉన్నారు.




# బ్రహ్మాండంగా... ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ఈనెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని పట్టణం లోని శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అధికారులు, అర్చకులతో ఎమ్మెల్యే ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై చర్చిం చారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర గోపురం కింద ఉన్న లక్ష్మీ నరసింహస్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు అత్యంత వైభవంగా ఉంటాయని, అక్కడ స్వామివారిని దర్శించుకుంటే అష్టైశ్వర్య కలుగుతాయని భక్తుల విశ్వాసమని, చాలామంది భక్తులు దర్శనం లేక ఇబ్బంది పడతారని కానీ కదిరి లక్ష్మీనరసింహస్వామి సైతం దర్శించుకుంటే అంతే స్థాయిలో దేవుని ఆశీస్సులు లభిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామనివివరించారు. పేదల దేవుడిగా కొలువైన లక్ష్మీనరసింహస్వామి ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా కదిరి తోపాటు కర్ణాటక నుంచి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భక్తులకు సౌకర్యాలు కల్పనకు ఆలయ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ శాసన సభ్యులుగా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహచార్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించడమే లక్ష్యం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు సెర్ప్ పిఎ బి శ్రీనివాసులు, విజయ వాహిని ఫౌండేషన్ ప్రతినిధులు సి వాసు, శంకర్ నాయక్ తెలిపారు. శనివారం సెర్ప్ ప్రతినిధులు స్థానిక వెలుగు కార్యాలయంలో గొర్రెలు, పొట్టేళ్ల పెంపకం దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటికే జీవనోపాధికి అవసరమైన అవకాశాలు నియోజకవర్గ ప్రాంతంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మరింత మెరుగైన కార్యక్రమాల నిర్వహణకు మీట్, లెదర్ ప్రాసెసింగ్ యూనిట్ పై చర్చించినట్లు చెప్పారు. గొర్రెలు, పొట్టేళ్ల పెంపకం దారులకు మార్కెటింగ్ సౌకర్యం, ఉత్పాదకత పెంచడం, వ్యాక్సినేషన్ గ్రేసింగ్ అందుబాటు, షెడ్ల నిర్మాణం, ఉత్పత్తిదారులకు భాగస్వామ్యం కల్పించడం తదితర అంశాలపై డైరెక్టర్లకు అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవనోపాధుల విభాగం ప్రాజెక్టు మేనేజర్ బి గంగాధర్, ఉరవకొండ ఏపిఎం శివయ్య, సీసీలు, వివో ఏ లు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారి ఉచిత ఎముకల పటుత్వ పరీక్షలు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర కళ్యాణమండపం నందు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత ఎముకల పటుత్వ పరీక్షలు నిర్వహించారు. అనంతపురం డాక్టర్ మహమ్మద్ గౌస్ వారి పర్యవేక్షణలో సుమారుగా 200 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, ఎముకల సంబంధిత వ్యాధిగ్రస్తులకు వీరికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అందరికీ సేవలను అందించారు. లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు గల వారికి 2వేలు రూపాయలు విలువ వైద్య సేవలు గల పరీక్షలను, మందులను ఉచితంగా అందించారు. అనంతరం అందరికీ భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు వేలూరు మరియప్ప, చాంద్ బాషా, శరభన్న గౌడ, జయరాం చౌదరి, నరేంద్ర, చంద్రశేఖర్ గుప్తా, ఆది, కలేకుర్తి లాలెప్ప, కవిటి మాబు, అబ్దుల్ రాఫ్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ సిఐ అండ్ ఐజీ మిషన్ చర్చి ఘనంగా ప్రారంభోత్సవం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రం లోని ఎన్ టీ ఆర్ సర్కిల్ న్యూ సీఐ అండ్ ఐజీ మిషన్ చర్చి ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే ముందస్తు క్రిస్మస్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించి కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా బళ్లారికి చెందిన ప్రముఖ దైవజనులు రెవరెండ్ చల్లాగాలి ప్రభాకర్ రావు హాజరై బైబిల్ సందేశాన్ని బోధించారు. తర్వాత కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం వితంతువు, ఒంటరి మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జోయేల్ చర్చి సెక్రటరీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ టీ పౌల్, ట్రెజరర్ నతానియేల్, జాయింట్ ట్రెజరర్ ప్రేమ్ కుమార్, డికెన్ మెంబర్లు సోమశేఖర్, రేషం కృపనందం, యోనా పాల్గొన్నారు.

## ఆంధ్ర సారస్వత పరిషత్ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయండి



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్లలోని మారెమ్మ దేవాలయంలో రచయితలు డాక్టర్ షమీవుల్లా, నరెడ్డుల రాజారెడ్డి, టివి రెడ్డి, దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ దేవి స్వామి, సాయినాథ్, రామ్మోహన్ రెడ్డి, శంకర్ పోస్టర్లను విడుదల చేస్తూ తెలుగు భాషను రక్షించుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలని అందుకు జనవరి 3, 4, 5వ తేదీలలో గుంటూరులో జరుగు ప్రపంచ తెలుగు మహాసభలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బెలుగుప్ప మండలంలో డివిజనల్ పురుషుల క్రికెట్ పోటీలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి క్రీడ మైదానం నందు కళ్యాణ దుర్గం డివిజన్ పురుషుల క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాటిల్ మల్లారెడ్డి డిప్యూటీ డిఇఓ గుత్తి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, శ్రీనివాసులు విద్యానికేత కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఎర్రి స్వామి పాల్గొన్నారు. ఈ డివిజనల్ పోటీలలో రాయదుర్గం నియోజకవర్గం ఐదు మండలాలు, కళ్యాణదుర్గం నియోజకవర్గము నుండి ఐదు మండలాలు, బెలుగుప్ప మండలం మొత్తం 11మండలాలు ఈ డివిజనల్ పోటీలలో పాల్గొంటున్నాయి. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు కూడా క్రీడలను నిర్వహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుపలకు తీయాలని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని, ఈ మంచి కార్యక్రమాన్ని క్రీడా స్ఫూర్తితో దీనిని పూర్తి చేయాలని ప్రతి ఒక్కరూ గెలుపోటములను సమానంగా స్వీకరించి ఎలాంటి ఉద్వేగాలకు



లోను కాకుండా ఈ క్రీడలను సజావుగా జరిగేటట్లు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. టిడిపి నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఫ్రెండ్లీ నేచర్ తో ఉపాధ్యాయుల పట్ల స్నేహపూర్వకంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడుతుందనీ, ఉపాధ్యాయులు కూడా ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. పాల్గొన్న జట్లకు భోజన వసతిని ఎంఈఓ మల్లారెడ్డి మరియు క్రీడాకారులకు స్నాక్స్ ను శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరన్న, ఎంఈఓ వేణుగోపాల్, పిడి లు గోపాల్ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా అయ్యప్ప సేవ... మనమందరం అన్నదమ్ములే





కనేకల్, మేజర్ న్యూస్ : భారతదేశంలో పుట్టిన వారంతా అన్నదమ్ములే మనమందరం సమానమే అంటూ కనేకల్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కుల మతాలకు అతీతంగా అయ్యప్ప స్వాములకు ముస్లిం యువకులు శక్తి అనగా భోజనం ఏర్పాటు చేసి మాలవేసిన స్వాములకు వడ్డించి సేవ చేసుకున్నారు. స్థానిక ఉరవకొండ రోడ్డుకు చెందిన ఇమామ్ అనే ముస్లిం యువకుడు అయ్యప్ప స్వాములకు శక్తి ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములకు ప్రతి ఏటా జావేద్ ముస్లిం యువకులు కుల మతాలకతీతంగా అయ్యప్ప సేవలో పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు కనేకల్ ముస్లిం యువకులు. రంజాన్ మాసంలో ముస్లింలకు హిందువులు ఎలా భోజనం ఏర్పాటు చేస్తారో అలాగే హిందువులకు ముస్లిం యువకులు కూడా భోజనాన్ని ఏర్పాటు చేసి హిందూ ముస్లిం భాయి భాయి అంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఆరో తరగతి ప్రవేశాల కోసం శనివారం ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగినట్టు ఎస్ కె ఉన్నత పాఠశాల హెచ్.ఎం సత్యనారాయణ తెలిపారు. పరీక్షా కేంద్రానికి 264 మంది విద్యార్థులను కేటాయించగా 144 మంది హాజరైనట్లు తెలిపారు. మిగిలిన 120మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు వెల్లడించారు.

## ప్రారంభమైన ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని కొత్తపేటలో గల శ్రీ సీత రామాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో డాక్టర్ నాగమణి మెమోరియల్ ఆల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంటులు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రెసిడెంట్ చాంద్ భాషా మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈశ్వరప్ప, యువర్ ఫౌండేషన్ అధ్యక్షుడు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, డాక్టర్ బి.వి సుబ్బారావు, పోలా ప్రభాకర్, పిఆర్వో రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చాంద్ బాషా మాట్లాడుతూ ఈ టోర్నమెంట్కు 20036 మంది ఇచ్చేసి క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. చెస్సును ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈశ్వరప్ప ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ చెస్సు పోటీలు ఆదివారంతో ముగుస్తాయని, మంచి ప్రతిభ కనబరిచిన వారికి నగదు రూ.1,25,000లు బహుమతి అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంకదారి రామచంద్ర గుప్తా, కౌన్సిలర్ కేత లోకేష్, గర్రె రమేష్ బాబు, మల్లికార్జున గుప్తా, యువర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి రథోత్సవం



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని రాయంపల్లి గ్రామం లో గ్రామంలో ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి పంచామృత అభిషేకం కుంకు మార్చన వస్త్రాలంకరణ పుష్పాలం కరణ ఆకు పూజ తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం రథాన్ని అందంగా అలంకరించి స్వామివారి ప్రథమను ప్రతిష్టిం చి గ్రామ పురవీధుల్లో యువకులను విడదల మధ్య డప్పు వాయిద్యాలు మధ్య ఊరేగింపును ఘనంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు గావించారు. సందర్భంగా గ్రామంలో బొమ్మల కొలువులు గాజులు దుకాణాలు సాయి సందర్భంగా గ్రామంలో బొమ్మల కొలువులు గాజులు దుకాణాలు విరివిగా వెలిసాయి. దీంతో గ్రామంలో పండుగ వాతరం నెలకొంది ఫోటో ఉంది: ఆంజనేయ స్వామి రథోత్సవం

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గ పరిధిలో పలువురు పేదలకు క్యాంపు ఎమ్మెల్యే కార్యాలయంలో రూ.11,99,185 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబు నాయుడు కి నియోజకవర్గ ప్రజల తరుపున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల అనిల్ కుమార్ యాదవ్ ,అనంత నాయుడు,బోయ పక్కీరప్ప మరియు టిడిపి నాయకులు,సిఎంఆర్ ఎఫ్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కన్వీనర్ గా కొత్తపల్లి శివయ్య



కనేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ గా కొత్తపల్లి శివయ్య ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానము నియమించింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన సోషల్ మీడియా కన్వీనర్ కొత్తపల్లి శివయ్య మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి మరియు నియోజకవర్గం యువ నాయకుడు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు. నా పైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీకి ఎల్లప్పుడు నా సహాయ సహకారాలు, అందిస్తానని తెలిపారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు
# 3899 మంది హాజరు

అనంతపురం విద్య మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 29 పరీక్షా కేంద్రాల్లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష 2026 సంవత్సరానికి సంబంధించి 6634 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష కోసం నిర్వహించిన ఈ పరీక్షకు 3899 మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని
# ఇంధనాన్ని పొదుపుగా వాడండి

### - రైల్వేలో అవగాహన ర్యాలీలు..కార్యక్రమాలు...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు ఇంధన వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వక్తలు కోరారు.జాతీయ 34వ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గుంతకల్లు రైల్వే విద్యుత్ నిర్వహణ విభాగం అధికారులు శ్రీనిభాష్ ఆదేశాల మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రైల్వే కాలనీలలో ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో సీనియర్ సెక్షన్ ఇంజినీర్ హరిక్రిష్ణ, రైల్వే విద్యుత్ విభాగం ఇంజనీర్లు రామ్మోహనరావు,మధుసూదనరావు లు, తదితరులు మాట్లాడుతూ..విద్యుత్ ను అవసరాల మేరకుమాత్రమే వినియోగించు కోవాలని, ఇంధన పొదుపు ఆవశ్యకతను వివరించారు. ఈసందర్భంగా గుంతకల్లు రైల్వే కాలనీలలో ప్రత్యేక ర్యాలీలు, కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో రైల్వే విద్యుత్ నిర్వహణ విభాగం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షిరిడీ ప్రత్యేక ఎక్స్ ప్రెస్ నేటి నుంచి రద్దు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల మీదుగా తిరుపతి–సాయినగర్ షిరిడీ–తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులును నేటి (ఆదివారం) నుంచి రద్దు చేసినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ఇటీవల తిరుపతి–సాయినగర్ షిరిడీ–తిరుపతి మధ్య రెగ్యులర్ రైలుసర్వీసులును ప్రారంభించిన నేపథ్యంలో ఈనెల 14,21,28 తేదీల్లో తిరుపతి నుంచి సాయినగర్ షిరిడీ వెళ్ళే నంబర్ 07637 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ తో పాటు, ఈనెల 15,22,29 తేదీల్లో సాయినగర్ షిరిడీ నుంచి తిరుపతికి బయలుదేరే నంబర్ 07638 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ ను సైతం రద్దుచేసినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

## వైసీపీ నుంచి నుంచి
## ఇద్దరు సర్పంచ్లు ఒక ఎంపీటీసీ టిడిపిలోకి చేరిక

అగళి మేజర్ న్యూస్: అగళి మండలంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. వైకాపా పార్టీ నుంచి టిడిపిలోకి వలసలు ప్రారంభమయ్యాయి.మండల పరిధిలోని ఆలూ డి సర్పంచ్ బసవరాజు కొమరేపల్లి సర్పంచ్ రామన్న, రావూడి పంచాయతీ ఎంపీటీసీ బసవరాజు శనివారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పే స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సర్పంచులకు ఎంపీటీసీలకు పసుపు కండువాలు కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన సర్పంచులు బసవరాజు,రామన్న, ఎంపీటీసీ బసవ రాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న తీరు చూసి టిడిపిలోకి చేరామని వారు తెలిపారు. అదేవిధంగా మడకశిర నియోజకవర్గంలో వైసిపి పార్టీలో సరైన నాయకత్వం లేకపోవడం వల్లే టీడీపీలోకి వారు చేరామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కష్టపడి పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జెడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ కామరాజు, సింగిల్విండో చైర్మన్ కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకటిన్నర ఏడాదిలో రూ.కోట్ల రూపాయలతో
# అభివృద్ధి పనులు చేస్తున్నాం

- : వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయ దుందుబి మోగిస్తాం.. ఎంపీ అంబికా
- : ఎంపీ అంబికాతో కలిసి పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- : రూ.కోటి 40 లక్షలతో రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభం





అనంతపురం, కార్పొరేషన్ మేజర్ న్యూస్ డిసెంబర్ 13– అనంతపురం నగరంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. శనివారం ముందుగా రాంనగర్ పార్కు వద్ద 82 లక్షలతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. శ్రీకంఠం సర్కిల్ వద్ద 40లక్షల రూపాయలతో సిసి డ్రైన్ కు భూమి పూజ చేశారు. ఉమానగర్ 20 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు లోని ఎస్బిఐ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో నగరాన్ని నాశనం చేశారన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీలు సమస్యలు కనిపిస్తున్నాయన్నారు. ఒకటిన్నర ఏడాదిలోని కోట్ల రూపాయలతో అన్ని డివిజన్లోనూ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట రోడ్డు, రాంనగర్ 80 ఫీట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెంటనే స్పందిస్తున్నారని.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నగరంలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారన్నారు. ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి.. నగరాన్ని సుందరంగా మారుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో నగరంలో దుందిబి మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# లోక్ అదాలత్ లో 164 కేసులు పరిష్కారం

### జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి న్యాయస్థానం లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఐపిసి (సిసి కేసులు 50,మద్యం సిసి కేసులు 69,చెక్ బౌన్స్ కేసులు 3, మెయింటెనెన్స్ కేసులు 2, బాంక్ పిఎల్సి కేసులు 2, ఎస్టిసి పెట్టి కేసులు 38 కేసులతో కలుపుకొని లోక్ అదాలత్ లో 164 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకు చక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు. కేవలం చిన్న పాటి తగాదాలతో మనస్పర్ధలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వారా కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. రాజీ కాదగ్గ కేసులను సులభమార్గంలో లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందన్నారు. చెక్ బౌన్స్ కేసులలో కక్షిదారుల మధ్య సయోధ్య కుదిరితే చెల్లింపులకు దశలవారీ చెల్లింపు గడువుతో అవార్డు జారీ చేస్తామన్నారు.ఇరు వర్గాలను లోక్ అదాలత్ లో విచారించి దోషాలను వారికి వివరించి భవిష్యత్తులో పునరావృతం కారాదని హెచ్చరికలు సైతం జారీ చేస్తుండడంతో వారిలో నేర స్వభావాన్ని తగ్గించేందుకు కూడా లోక్ అదాలత్ లు దోహదపడుతున్నాయని వివరించారు.సుదీర్ఘకాలం కొనసాగుతున్న సివిల్ తగాదాలు.తద్వారా లోక్ అదాలత్ లో సత్వర న్యాయం జరుగుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్ రెడ్డి నిడిమామిడి శ్రీనివాస్, లెక్కల యదుభూషన్, కుంచేపు శ్రీనివాసులు, నాగేంద్ర,మౌనిక కిరణ్ ,క్రిమినల్ క్లర్క్ మంజునాథ్,సివిల్ క్లర్క్ జ్యోతిబాయి, ఏఎల్ఏసి లక్ష్మానాయక్, వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు, కోర్టుకానిస్టేబుల్స్ పాల్గొన్నారు .

## ఐకమత్యంతో జర్నలిస్టుల
# సమస్యలను పరిష్క రించుకుందాం

### -- ఏపీ జేయుఫ్ జిల్లా అధ్యక్ష, గౌరవాధ్యక్షులు
### - రాయదుర్గం ఏపీజేయుఫ్ నూతన కమిటీ ఎన్నిక



రాయదుర్గం, మేజర్ న్యూస్: యూనియన్లతో సంబంధం లేకుండా ఐకమత్యంతో ఉండి , జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించుకుందామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ఫోరం (ఏపీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు మల్లిబోయిన రామాంజినేయులు, గౌరవాధ్యక్షులు ఏ.రవిచంద్ర పిలుపునిచ్చారు. ఏపీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఉజేఫా, వంద్రమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని కణేకల్లు రోడ్డులో ఉన్న సమైఖ్యాంధ్ర భవనంలో శనివారం నిర్వహించిన యూనియన్ విస్తృతస్థాయి సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు యూనియన్ కు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని, ఏవైనా సమస్యలు వస్తే చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే యూనియన్ పేరు అడ్డుపెట్టుకుని బ్లాక్ మెయిల్ పనులకు పూనుకుంటే యూనియన్ నుండి తొలగిస్తామని వారు హెచ్చరించారు. అంతే కాకుండా సపోర్ట్ కూడా చేయబోమని తెగేసి చెప్పారు. కావున యూనియన్ నాయకులు హుందాగా వ్యవహరించి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ఏపీజేఎఫ్ కు మంచి పేరు తేవాలని వారు కోరారు.రాయదుర్గం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికు ఏపీజేఎఫ్ నూతన కమిటీని జిల్లా అధ్యక్ష గౌరవాధ్యక్షులు రామాంజినేయులు, రవిచంద్ర ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవాధ్యక్షులుగా పసుపులేటి వన్నప్ప, అధ్యక్షులుగా ఓబులేసు, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఆవుల మనోహర్, సవారప్ప, కార్యదర్శులుగా హేమచంద్రారెడ్డి, గోపాల్, కోశాధికారిగా ప్రైమ్9 రమేష్ , ప్రచార కార్యదర్శులుగా నాగభూషణం, ఫణి కుమార్, కార్యవర్గ సభ్యులుగా హనుమంతరాయుడు. పెన్నయ్య, భాష, మధు, అబ్బాస్, మహమ్మద్, సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనకమిటీ సభ్యులను వారు శాలువాలు కప్పి సత్కరించారు.

## శ్రీ సద్గురు నారాయణార్యారూడ స్వాములవారి 52వ ఆరాధన మరియు రథోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూడ స్వామి వారి 52 వఆరాధన ఉత్సవాలు ఈనెల 15వ తేదీన సోమవారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు స్వస్తిశ్రీ శాలివాహన శకం 1947 శ్రీ విశ్వావసునామ సంవత్సర మార్గశిర బహుళ ఏకాదశి సోమవారం ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, మహా మంగళహారతి తీర్థప్రసాదాలు జరుగునని పై పూజా కార్యక్రమంలు మార్తాడు మఠాధ్యక్షుడు శ్రీ జ్ఞానమూర్తి స్వామిచే నిర్వహించబడునని మరియు సాయంత్రం 6 గంటలకు రథోత్సవం ఊరేగింపు జరుగుతాయని, వచ్చిన భక్తులకు అన్నదానం మరియు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. సోమవారం మూడు గంటలకు కీర్తిశేషులు భీమిరెడ్డి బ్రదర్స్ వారి కుటుంబ సభ్యులచే గంగపూజ నిర్వహించబడునని, రాత్రికి 8 గంటలకు భజన పోటీ కార్యక్రమాలు ఉంటాయని, ఈ భజన పోటీ కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, మొదటి బహుమతి రూ.5000లు, రెండో బహుమతి రూ.4000లు, మూడో బహుమతి రూ.3000లు, నాలుగో బహుమతి రూ.2000లు, ఐదవబహుమతి రూ.1000లు ఇవ్వడం జరుగుతుందని ఈ బహుమతుల దాతలు జెడ్పిటిసి మమత భర్త త్రిలోక్ రెడ్డి అని, అలాగే అన్నదాన కార్యక్రమానికి ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవములో భాగంగా ఊర్రాలు, డ్రమ్స్, మంగళ వాయిద్యాలతో, నంది కోలాటలు, చెక్కభజనలు, భజనలతో కార్యక్రమాలు నిర్వహించబడునని, కావున స్వామి వారి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో రథోత్సవంలో పాల్గొని స్వామి వారికి కృపకు పాత్ర కాగలరని నారాయణ స్వామి మఠాద్యక్షులు మా రాచి సూర్యనారాయణ స్వామి, శ్రీ నారాయణ స్వామి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అట్టహాసంగా యువనేత జన్మదిన వేడుకలు

### భారీగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గుమ్మనూరు ఈశ్వర్ ఫ్లెక్సీలతో గుత్తి పట్టణం పసుపు మయంగా మారింది. టిడిపి పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరి మార్కెట్ యార్డ్ చైర్మన్ సూర్య ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, రాజా, గోవిందు ఆధ్వర్యంలో గుమ్మనూరు ఈశ్వర్ జన్మదిన వేడుకలను పట్టణంలోని తాడిపత్రి రోడ్ లో గల స్పందన ఫంక్షన్ హాల్ లో భారీగా ఏర్పాట్లను చేశారు. గుత్తి పట్టడానికి విచ్చేసిన గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులకు టిడిపి శ్రేణులు గజమాలతో స్వాగతం పలికారు. గాంధీ సర్కిల్ నుండి స్పందన ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున ర్యాలీ గా వెళ్లారు. అనంతరం గుత్తి, పామిడి, గుంతకల్లు నుండి వచ్చిన టిడిపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు గుమ్మనూరు ఈశ్వర్ కు పూలమాలలు వేసి కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనర్ లక్ష్మీ రంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి పల్లా సాంబశివ యాదవ్, లాయర్ సోమశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు బద్రి వలి, వేణు, తిమ్మప్ప, మద్దిలేటి రామకృష్ణ, సర్పంచ్ లింగమయ్య, కోడ లక్ష్మణరావు, కొత్తపల్లి రామంజి, నరేంద్ర తోపాటు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమెరికాలో ఎంఎస్ డాక్టరేట్ పొందిన నల్లచెరువు విద్యార్థిని



**నల్లచెరువు, మేజర్‌న్యూస్ :** నల్లచెరువు మండలంలోని ఓరువాయి పంచాయతీ కుమ్మరవాండ్లపల్లి గ్రామానికి చెందిన కదిరిసాని దేవేంద్రగౌడ్,గౌరీ దంపతుల కుమార్తె కదిరిసాని దివ్యశ్రీ అమెరికా లోని టెక్సాస్ లామర్ యూనివర్సిటీలో ఎంఎస్‌ను పూర్తి చేసి, నేడు డాక్టరేట్ పట్టా పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దివ్యశ్రీ చిన్నతనం నుంచి విద్యలో మంచి ప్రతిభ కనుబరచడం జరిగింది. పదో తరగతి దేవిరెడ్డిపల్లి వద్దనున్న ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు, ఇంటర్మీడియట్ ను తిరుపతిలోనూ, బి.టెక్‌ను పుత్తూరులో పూర్తి చేయడం జరిగిందన్నారు.ఆపై ఎంఎస్ చదివేందుకు అమెరికాకు వెళ్లడం జరిగిందన్నారు. ఎంఎస్ పట్టా పొందడంపై తల్లిదండ్రులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, నల్లచెరువు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు.మండలానికి చెందిన కదిరిసాని దివ్యశ్రీ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి.. ఆపై అమెరికాలో ఎంఎస్ పట్టా పొందడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అలాగే కదిరిసాని దేవంద్రగౌడ్ కుమారుడు కదిరిసాని భరత్ బెంగుళూరులోని బి.టెక్ చదువుతున్నారు. కుమార్తె, కుమారుడు ఉన్నత చదువులు చదువుతూ తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు సాధించి పెడుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి విశేషంగా పంచామృత అభిషేకం. విశేషంగా పుష్పాలంకరణ, మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి ప్రాకారోత్సవము నిర్వహించారు. సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కు వివిధపుష్పాలతో సుందరంగా అలంకరించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాద్ వినియోగము. అన్న ప్రసాద్ వి సమస్త భక్తాదులు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద్ స్వీకరించి ఆంజనేయస్వామికి అనుగ్రహం పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలించే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు అభిషేకాలు చేయించుకుని మొక్కుబడును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో నరసింహారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు. ధర్మకర్త మండలి అన్నదాన కమిటీ సభ్యులు చైర్మన్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారణ స్వాములకు దుప్పట్ల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో అయ్యప్ప మాలధరణ స్వాములకు దుప్పట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు దంపతులు శ్రీలక్ష్మి, శ్రీనివాస్ డీజీఎం హుబ్లీ ఎయిర్పోర్ట్ వారి కుమార్తె చిరంజీవి హారిక పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం తడకలేరు వద్ద ఉన్న అశ్వర్థనారాయణస్వామి ఆలయంలో శివ స్వాములకు, అయ్యప్ప స్వాములకు ఇతరులకు మొత్తం 28 మందికి దుప్పట్లు, టవల్స్ వాటర్ బాటిల్స్, పండ్లు దక్షిణ ఇచ్చి స్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీనివాసులకు నిర్మల మురళి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మల్లికార్జున, శివరాజు ప్రసాదు, శశికళ మాజీ సర్పంచి వెంకటలక్ష్మి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ప్రేమించనివాడే నిజమైన దేశద్రోహి

### హిందూ సమ్మేళనంలో కరిబసవ స్వామిజీ



ఉపన్యసిస్తున్న శ్రీ కరిబసవ స్వామీజీ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భరతఖండంలో పుట్టి, భారత దేశాన్ని ప్రేమించకుండా , ఒకవైపు ఇక్కడి పంచభూతాలను ఆస్వాదిస్తూ , మరోవైపు దేశ విచ్ఛిన్నతకు ఆజ్యం అందిస్తూ, కుట్రలతో అక్కసు వెళ్ళగక్కే వాడే "నిజమైన దేశద్రోహి" అని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామిజీ అన్నారు. పట్టణంలోని వ్యవసాయమార్కెట్ కమిటీ లో "హిందూసమ్మేళన నిర్వహణ సమితి" అధ్యక్షులు బీసా శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించిన హిందూసమ్మేళన కార్యక్రమానికి స్వామితో పాటు అఖిల భారత ధర్మజాగరణ ప్రముఖ్ శ్యాంకుమార్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ హిందుత్వం అనేది మతం కాదని, సంస్కృతి, సాంప్రదాయాల మేళవింపుతో కూడిన ఒక జీవన విధానం అన్నారు. 6వేల సంవత్సరాల క్రితం హిందూ ధర్మం పుట్టిందన్నారు. ఆ తదుపరి బౌద్ధమతం, జైనమతం, క్రైస్తవమతం, ఇస్లాం మతం పుట్టాయన్నారు. అన్ని మతాలు కలిసి మెలిసి జీవనం సాగించే గడ్డ భారత ఖండం అన్నారు. దేశాభిమానం, భాషాభిమానం, కృషాభిమానం, ఆత్మాభిమానం, దైవాభిమానం కలిగి ఉండడమే హిందు వైశిష్ట్యం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ సంస్కృతి, సాంప్రదాయలతో కూడిన హిందూమతంతో పాటు దేశాభిమానం కలిగి జీవించాలని సూచించారు. అఖిల భారత ధర్మజాగరణ ప్రముఖ్ శ్యాంకుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయంతో కూడిన కళలను పిల్లలకు నేర్పించాలన్నారు. దేశంలో సుమారు లక్షకు కు పైగా ఇలాంటి హిందూ సమ్మేళన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. హిందూ దేశం ఇతర మతస్థులైన మహమ్మదీయులు, ఆంగ్లేయుల చేతిల్లోకి వెళ్లిందంటే అది వారి సూరత్వం కాదని, హిందువుల్లో పాదుకుని ఉన్న బలహీనతే కారణమని, వందేళ్ల క్రితం స్వయం సేవక్ సంఘ్ డా. హెడ్గేవార్ గుర్తించారన్నారు. మనలో లోపించిన క్రమశిక్షణ, దేశభక్తి, ఒకే సమాజం , హిమాలయాల నుండి హిందూసముద్రం దాకా అంతా ఒకటే అనే భావన లోపించడం వల్లే వారు మనల్ని పాలించారన్నారు. అందుకే హిందూసమాజాన్ని సంఘటితం చేయడానికి స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భవించిందన్నారు . వందేళ్లకు పైగా కృషి చేయడంతో ఈనాడు హిందూ సమాజం జాగృతం అయిందన్నారు. హిందూ సమాజ అభివృద్ధి కోసం ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారన్నారు. కావున ప్రతి ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని, హిందూ సమాజ సాంప్రదాయాన్ని ఎలుగెత్తి చాటాలని ఆయన కోరారు. హిందు సమ్మేళనంలో వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కోలాటం, ఏకపాత్రాభినయం, నాటికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పొరాళు శిల్ప , మాజీ చేర్మెన్ ఉపేంద్ర రెడ్డి, హిందూసమ్మేళన నిర్వహణ సమితి ఉపాధ్యక్షులు జింకా వసుంధర, రాజేశ్వరి, కోదండ సత్తి, మలార్ ఖాన్ శంకర్, సహ కార్యదర్శి సుహాసిని, కోశాధికారి సుధాకర్ మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులతో పాటు పురప్రముఖులు, ప్రజలు హాజరయ్యారు.



హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, పురప్రజలు



సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు




# ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

### ప్రజా దర్బార్ కు విశేష స్పందన

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చామలగుండి పంచాయతీ నందు బయారెడ్డిపల్లి గ్రామంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమ నిర్వహించగా. ముఖ్యఅతిథిగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించి, సమస్యలపై సత్వరం సంబంధిత అధికారులకు పరిష్కారం చూపే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించే విధంగా బాధ్యతగా వ్యవహరిస్తూ నిరంతరం ప్రజా సంక్షేమం కొరకు ముందుకు సాగుతానని, నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పడినటువంటి గుంతలు యుద్ధప్రాతిపదికన పూడ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఎంఎల్ఏ తెలిపారు. చామలగొంది నుండి తిమ్మమ్మ మర్రిమాను కు లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివిఎస్ శర్మ , తహశీల్దార్ బాబురావు, ఎంపీడీఓ రామ కృష్ణ, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, సర్పంచులు శివప్ప నాయుడు, సీఎస్ఏ సుధాకర్, గజ్జల సిద్ధార్థ రెడ్డి ,చంద్ర శేఖర్, నాయకులు దొనికొండ ఆనంద్, అక్రమ్ భాష , నరసింహులు (చిన్నోడు), వేణుగోపాల్ రెడ్డి, డీలర్ బాబు, పవన్ కుమార్, స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎం అండ్ హెచ్ఓ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శ్రీ సత్యసాయి జిల్లా డీఎం అండ్ హెచ్ఓ ఫైరోజా బేగం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్సీలో అందుతున్న వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.హాజరు, ఓపీ, కాన్పులు, ల్యాబ్, వీఎల్ఎఫ్ రిజిష్టర్లు, వ్యాక్సిన్ గదిని పరిశీలించి రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. పిహెచ్సీలోనే కాన్పులు నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, సిబ్బంది షిఫ్ట్ డ్యూటీలను క్రమంగా పాటించాలని మెడికల్ ఆఫీసర్‌కు ఆదేశం చారు.పిహెచ్సీకి వచ్చే ప్రతి రోగికి అవస రమైన వైద్యసేవలు, పరీక్షలు సమయానికి అందించాలని, ముఖ్యంగా హైరిస్క్ గర్భవతులపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం పై వివరాలు అడిగి తెలుసుకుని, అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లో పూర్తిస్థాయి లక్ష్యం సాధన చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఎ

# మోడల్ కాలనీలో ఘనంగా హిందూ సమ్మేళనం



**హిందూపురం మేజర్ న్యూస్:** ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు సందర్భంగా మోడల్ కాలనీ బస్తీలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోన కణ్వాశ్రమం పీఠాధిపతులు దత్తా నందగిరి స్వామి పాల్గొని ప్రసంగం చేశారు. ప్రియా నాట్యమండలి వారిచే భరతనాట్యము, వందేమాతరం, మొదలగుసాంస్కృతిక కార్యక్రమాలు , భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ హిందువులంతా సంఘటితమై హిందుత్వాన్ని ఊపిరిగా ఆచరించడం ద్వారా హిందూ దేశం పరమ వైభవ స్థితిని మరలా పొందుతుందని ఉద్ఘాటించారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ గ్రామ వికాస్ ప్రాంత ప్రముఖ్ తిరుపతయ్య మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరము నిర్మించడం హిందూ చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. యువత సరైన మార్గంలో నడవడం ద్వారానే ఈ దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. మతమార్పిడులు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, ప్రతి హిందువు కనీసం ముగ్గురు లేదా నలుగురు సంతానాన్ని కలిగి ఉండాలని తెలిపారు. మహిళా వక్త పుష్పావతి మాట్లాడుతూ, ప్రతి తల్లి తన సంతానాన్ని గమనిస్తూ పెంచాలి, పిల్లల పెంపకంలో ప్రధాన పాత్ర తల్లిదే అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 1000 మంది హిందువులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సంచాలన సమితి అధ్యక్షులు విశ్రాంతి ఏఎస్ఐ నారాయణప్ప , సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సచివాలయాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రామనపల్లి కొమరేపల్లి గ్రామాల్లో గ్రామ సచివాలయ భవనాలకు శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు శనివారం భూమి పూజ చేశారు. ఒక్కో గ్రామ సచివాలయం భవనాన్ని రూ. 32 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించనున్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రమైన అగళిలో ఎన్నో ఏళ్లుగా ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా అగళి ఎలిమెంటరీ పాఠశాల వద్ద భూమి పూజ చేశారు. అదేవిధంగా నరసాంబుది గ్రామానికి 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి ప్రారంభమైందని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, జెడ్పిటిసి ఉమేష్, ఎంపీపీ కామరాజు,సింగిల్ విండో చైర్మన్ కుమారస్వామి,ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, రామనపల్లి ఆర్ఎంపీ డాక్టర్ కృష్ణప్ప, శ్రీనివాస ఆచార్, ఇరిగేపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బసవరాజు, అలూ డి సీనియర్ నాయకుడు మాస్టర్ నరసింహప్ప, కసాపురం శివన్న, రవి, గోవిందప్ప, జుంజన్న, కురు సొంగనపల్లి ఉమేష్,రంగనాథ్, రామన్న, శ్రీకంఠ, రాకేష్, రామచంద్ర, జయరామ పూల వ్యాపారి నారాయణప్ప, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోవిందరాజు, లాయర్ రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండు స్టేషన్ మేనేజర్ గా నాగమునెప్ప



**కదిరి, మేజర్ న్యూస్:** పుట్టపర్తి జిల్లా రవాణాధికారి కార్యాల యంలో టికెట్లు చెకింగ్ అధికా రిగా విధులను నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్-స్పెక్టర్ గ్రేడ్-3 కి డిప్యూటీ సూపరింటెండెంట్ గా పదోన్నతి కల్పించి కదిరి డిపోకు కేటాయించారు. శనివారం నాగము నెప్ప కదిరి డిపో నందు పదోన్నతిపైన రిపోర్టు చేశారు. స్టేషన్ మేనేజరు గా రిపోర్టు చేసిన సందర్భముగా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయకులు ఎన్.వి.రమణ, బైరిశెట్టి, ఓబులేసు, శ్రీనివాసులు, ఆదినారాయణ, సుధాకర్, రవి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు. నాగ మునెప్ప కదిరిడిపో నం దు గతములో కండక్టరుగా పనిచేసిన అనుభవవున్నదని బైరిశెట్టి తెలిపారు.

# మండల పరిషత్ లో సాధారణ సర్వసభ్య సమావేశం



**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది సభ యొక్క ముఖ్య ఉద్దేశం మండలంలో ఉండే ప్రజా సమస్య పై అందరూ ఎంపీటీసీ లు పంచాయతీ ఉన్న సమస్యలు చర్చించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ రాధమ్మ జెడ్పిటిసి బిఎన్ భూతరాజు సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప,డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్ మండలం ఎంపీటీసీ లు మండల పరిషత్ సిబ్బంది మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు



**అగళి మేజర్ న్యూస్:**అగళి ఉన్నత పాఠశాలలో అగళి వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ ను శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి జిల్లాస్థాయిలో అగళి ప్రాంతానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ పోటీలలో అనంతపురం రూరల్, అనంతపురం, ఎంజీఎం హిందూపురం, కొడికొండ,గోరంట్ల, పామిడి,మూతిమడుగు,ఎస్సార్ పల్లి,పెనుగొండ, రొద్దం,శంకరగల్లు, కొండూరు, అమరాపురం తదితర 26 టీంలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలలో గెలిచిన టీమ్లకు మొదటి బహుమతి కింద రూ. 33,333, నగదు, రెండో బహుమతి కింద రూ. 22,222 నగదు, మూడో బహుమతి కిందరూ. 11,111 నగదు, నాలుగో బహుమతి కింద రూ. 5,555 నగదు ప్రోత్సాహం షీల్డ్ కప్పులు, మెమొంటోలు బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, ఎంపీపీ కామరాజు, సింగిల్విండో చైర్మన్ కుమారస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ శివప్ప, టీచర్ కా టప్పలైన్ మ్యాన్ నరసింహమూర్తి,మాజీ సర్పంచ్ శివలింగప్ప,రవికుమార్, శివానంద్,సోకాత్ శివన్న తదితరులు పాల్గొన్నారు



# లోక్ అదాలత్‌లో 294 కేసులు పరిష్కారం

### సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర్లు.

**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణములోని సీనియర్ జూనియర్ కోర్టుల్లో జరిగిన లోక్ అదాల కార్యక్రమంలో 294 కేసులు పరిష్కారం అయ్యాయని సీనియర్ సివిల్ జడ్జ్ టి. వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జ్ నందిని, ఏడీఎం జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ లోక్ అదాలతో రాజీకు తగ్గ కేసులు మాత్రమే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 6, క్రిమినల్ కేసులు 281, పి ఎల్ సి కేసులు 7, మొత్తం విరిసి 294 కేసులను పరిష్కరించడం జరిగింది అన్నారు. షటిల్ అమౌంట్ గా 62 లక్షల 31 వేల 419 రూపాయలు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షులు కరీం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లో సిఐలు ,ఎస్ఐలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలపై తీర్మానం



**కదిరి, మేజర్ న్యూస్:** విజయవాడ మహాసభలో పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యల పట్ల దాదాపు 16 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి, వాటి పరిష్కారం నకై ప్రభుత్వం నకు నివేదించి, పరిష్కారం చేయుటకు కృషి చేయుదును తెలియజేసిన మజ్దూర్ అసోసియేషన్ రాష్ట్ర నూతన అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.వి.రమణా రెడ్డి కి కదిరి డిపో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన సలహాదారు హరి మోహన్ ధన్యవాదాలు తెలిపారు. కరువు భత్యం, గ్రాట్యూటీ, లీవుల డబ్బులు, హెల్త్ కార్డు సమస్యలు, తెల్లరేషన్ కార్డు, ఎస్.ఆర్.బి.ఎస్ అమలు, సూపర్ లగ్జరీ బస్సులలో ఉచి త ప్రయాణం తదితర సమస్యలను ప్రస్తావించి, రిటైర్డు ఉద్యోగులకు న్యాయం చేయుటకు ముందుకు వచ్చిన ఏకైక అసోషియేషన్.ఎన్.ఎం.యు.ఎ నేనని హరిమోహన్ తెలిపారు. తమ స మస్య లను ప్రస్తావించి మహాసభ లో తీర్మానం చేసిన నాయకులకు సెక్రటరీ బాష్, అధ్యక్షులు జి.గోపాల కృష్ణ, నాయకులు సురేంద్రరెడ్డి, నరసింగరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పిల్లలకు అ,ఆలు నేర్పే తల్లి అంగన్వాడీ కార్యకర్తే..

అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత
అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్ పిల్లలకు అన్నం తినడం, అ,ఆలు నేర్పే మొదటి తల్లులు అంగన్వాడీ కార్యకర్తలేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలోని అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 6మందికి, రామగిరి మండలంలో నలుగురికి, కనగానపల్లి మండలంలో 8మందికి మొత్తం 18 మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరించారు. వారికి ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే పరిటాల సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో సెల్ ఫోన్ ధర 12వేల 500 రూపాయలు వెచ్చించి మీకు ఈ సెల్ ఫోన్లు అందించిందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 349 సెంటర్లలోని అంగన్వాడీ వర్కర్లకు సెల్ ఫోన్స్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 171 అంగన్వాడీ సెంటర్ల వారికి సెల్ ఫోన్లు అందజేశామన్నారు. పిల్లలకు మరో తల్లిలాగా అన్నీ నేర్పేది అంగన్వాడీలేనన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్తామని హామీ ఇచ్చారు. మీరు అడిగే న్యాయమైనడిమాండ్లు పరిష్కారమయ్యేందుకు చొరవ తీసుకుం టామన్నారు. మరోవైపు పిల్లలకు చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు సెల్ ఫోన్లు అలవాటు చేయించారన్నారు. దీని వలన పిల్లలకు చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి ఇలాంటి వాటిపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

# ధర్మవరంలో నిరుద్యోగ యువతకు ఉచిత బ్యాంక్ కోచింగ్

- హాస్టల్ భోజన సదుపాయాల కోసం
రూ.42,000 చెక్కు అందజేత




శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ, ప్రతిభావంతులైన యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే లక్ష్యంతో సంస్కృతి సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత బ్యాంకింగ్ కోచింగ్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా, శనివారం సంస్కృతి సేవా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి , ధర్మవరం నుండి ఎంపికైన 12 మంది ప్రతిభావంతులైన విద్యార్థినులకు ఒక నెలకు హాస్టల్ భోజన సదుపాయాల నిమిత్తం రూ.42,000 చెక్కును నంద్యాల జిల్లా 'గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సంస్థ' నిర్వాహకులకు అందజేశారు.సంస్కృతి సేవా సంస్థ తరపున 12 మంది ఎంపికైన విద్యార్థినులకుఒక సంవత్సరం పాటు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్,ఉచిత వసతి మరియు భోజన సదుపాయాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన శిక్షణఅందిస్తూ, వారు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించే విధంగా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం మరియు మార్గనిర్దేశం అందిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమం రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో అమలులోకి వచ్చింది.యువతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవసరమని, ప్రత్యేకించి గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు సరైన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఎంతైనా ఉందన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ





మడకశిర రూరల్ మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా మడకశిర మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా మడకశిర మండల పరిధిలోగల గుండుమల గ్రామంలో శనివారం రోజు కేజీబీవీ నూతన కళాశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి,అనంతరం గోవిందాపురం గ్రామంలో నూతన సచివాలయ భవనాన్ని మరియు విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు.తదనంతరం గంగలవాయి పాళ్యంలోని సచివాలయ భవనాన్ని మరియు రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ...నూతనంగా ఏర్పాటు చేసిన కేజీబీవీ కళాశాల భవనంలో విద్యార్థులకు సౌకర్యంగా వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని నాణ్యమైన స్వచ్ఛమైన భోజనాలను ఇవ్వాలని కేజీబీవీ నిర్వాహకులకు తెలియజేశారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.కేజీబీవీ పాఠశాల 9వ తరగతి విద్యార్థి దిశ జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు విద్యార్థికి అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ లతోపాటు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల కన్వీనర్లు,సింగల్ విండో అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్.. రైతుకు తీవ్ర నష్టం



రామగిరి మేజర్ న్యూస్ : మండలం ఏడుగుర్రాళ్లపల్లి గ్రామానికి చెందిన వాసి నారాయణ కి చెందిన వ్యవసాయ పొలంలో వ్యవసాయ బోరు వద్ద శనివారం షార్ట్ సర్క్యూట్ జరగడం వల్ల మొక్కజొన్న గడ్డి డ్రిప్ పరికర పైపులు మొత్తం కాలిపోయాయి. దీంతో రైతుకు రెండు లక్షల వరకు తీవ్ర నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలి పారు. ప్రభుత్వం ఆదుకోవాలని వాసునారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

## ఉత్సాహ భరితంగా జరిగిన టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్..



ధర్మవరం రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ ఆర్ టి స్టేడియంలో ధర్మవరం డివిజనల్ క్రికెట్ టీచర్స్ గవర్నమెంట్ ఉత్సాహపరితంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాజేశ్వరి దేవి పాల్గొనడం జరిగిందని తెలిపారు. డివిజన్లోని పీడీలు అందరూ పాల్గొని క్రికెట్ ను ఉత్సాహపరచడం జరిగిందన్నారు. మొదటి మ్యాచ్లో కనగానపల్లి–ముదిగుబ్బ తలపడగా ముదిగుబ్బ టీచర్స్ బృందం విన్నర్స్ గా నిలిచారు. తదుపరి రెండవ మ్యాచ్లో తాడిమర్రి –చెన్నె కొత్తపల్లి పోటీ పడగా విన్నర్గా తాడిమర్రి వారు గెలవడం జరిగిందన్నారు. మూడవ మ్యాచ్లో ధర్మవరం–బత్తలపల్లి తలపడగా ధర్మవరం వారు గెలుపొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ ఎంఈఓ రమణప్ప తాడిమర్రి ఎంఈఓ వెంకటేశు ,బత్తలపల్లి ఎంఈఓ సురేష్ నాయక్ ,పోలేపల్లి ఎంఈఓ సుధాకర్, డివిజన్ పరిధిలోని బీడీలు తోపాటు అంజన్న శివానగర్ రాజేశ్వరరావు, డివిజన్లోని పీడీలతోపాటు టీచర్లు అంజన్న లక్ష్మీనారాయణ, రఘు, ఓబులేసు, నాగేంద్ర, రమేష్, నాగరాజు, స్వరూప, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## పురం అభివృద్ధే ఎమ్మెల్యే బాలకృష్ణ లక్ష్యం..



.హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:– హిందూ పురం పట్టణాభి వృద్ధి వేగవం తం గా చేయాల న్న దే ఎమ్మెల్యే బాల కృష్ణ లక్ష్య మని అందు కోసం వాడ వాడ లా అభివృద్ధి కార్య క్రమాలు జరుగు తాయని మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు పేర్కొన్నారు.చౌడేశ్వరి కాలనీ నందు పార్కు ప్రహరీ గోడ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులు 22 లక్షల రూపాయలతో నిర్మించడానికి భూమి పూజ నిర్వహించారు. అలాగే రెండో వార్డు నందు చౌడేశ్వరి కాలనీలో వివిధ అభివృద్ధి పనులు కూడా జరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ వార్డ్ కౌన్సిలర్ రామచంద్ర పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ సీనియర్ నాయకులు నాగరాజు రూరల్ అధ్యక్షులు రాము అంగన్వాడి రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మి నాయకులు దుర్గా నవీన్ అశోక్ రవి ప్రసాద్ రవీంద్ర భార్గవ అమీన్ బాబురెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కంచి సముద్రంలో ఘనంగా సీతారాముల రథోత్సవం.



లేపాక్షి మేజర్ న్యూస్:– మండల పరిధిలో కంచి సముద్రంలో సీతారాముల బ్రహ్మ రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ గోవిందావళి బ్రహ్మ చైతన్య స్వాముల వారి 11వ ఆరాధనోత్సవం ఘనంగా జరిగింది. అందులో భాగంగా శనివారం ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక హోమం, నవగ్రహ హోమం, శ్రీరామ హోమాలను నిర్వహిం చారు. సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రామనామ జపంతో సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా బ్రహ్మర థోత్సవం వరకు తీసుకువచ్చారు. విగ్రహాలను బ్రహ్మ రథంపై కూర్చుండబెట్టి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం అశ్వర్థ కట్ట నుండి ప్రధాన వీధుల గుండా ముందుకు సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నరేంద్ర ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, గ్రీన్ పార్క్స్ నాగరాజు, నాగలింగారెడ్డి, శ్రీరామిరెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, శనివారమప్ప, లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఫైరోజా బేగం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా రోగులకు అందుతున్న సేవలను, వాటి రికార్డులను పరిశీలించారు. ఫార్మసిని, ల్యాబ్, కంప్యూటర్ గదిని, వార్డు, కాన్పు గదుల ను పరిశీలించారు. టీకాల కార్యక్రమం నిర్వహణ గురించి ఆరా తీశారు. వాక్సిన్ లాజిస్టిక్ ఫారం పుస్తకాన్ని పరిశీలించా రు. గర్భిణులకు, చిన్న పిల్లలకు వేసే వాక్సిన్ అన్ని సచివాలయాల నుండి తీసుకెళ్లినట్లు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. వాక్సిన్.మందుల కొరత లేకుండా చూసుకొని, రోగులకు గర్భవతులకు, బాలింతలకు ఇతరులకు మెరుగైన సేవలను అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి ప్రజలకు వివరించి, వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రి లోని రికార్డులు,



ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 21 వ తీదీన జరగ బోవు పల్స్ పోలియో ఇమ్యు నైజేషన్ కార్యక్రమం విజయ వంతం చేయాలని, సిబ్బందినిఆదేశించారు. ఓ. పి. సేవలను, ఇతర సేవలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చేస్తున్నట్లు పి. హెచ్. సి. వైద్యాధికారి డా. అపర్ణ వివరిం చారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ లు ఇర్ఫాన్ బాషా, నాగమ్మ, స్టాఫ్ నర్సు అపర్ణదేవి, ఫార్మసీ ఆఫీసర్ రాము నాయక్, కార్తీక్ రెడ్డి, జయలక్ష్మి, తది తరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ కూల్చివేతకు నిరసనగా రాస్తారోకో



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం మార్టూరు గ్రామంలో ఉన్న బస్సు షెల్టర్ని కూల్చివేసిన వారిపై కఠిన చర్ల తీసుకోవాలని గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న బస్టాండ్లను కూల్చి వేశారని కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తిరిగి బస్టాండ్లను పునర్ నిర్మించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని ఓరువాయు గ్రామంలోఉరాతి వేణుగోపాల్ (ఆర్మీ) నేతృత్వంలో శనివారం ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వాములు రొద్దం మనోహర్ రెడ్డి, రెడ్డియాగంటిల సమక్షంలో పూజ కార్యక్రమాలు ముందుకు సాగాయి. స్వామి యే శరణమయ్యప్ప అంటూ స్వామివారి శరణు ఘోషతో పూజా కార్యక్రమం మొదలై సకల దేవతలు సంకీర్తనలు, లోకవీరం, అభిషేకాలు, అర్చనలు, దూప దీప నైవేద్యాలు, సత్యం జ్యోతి, పైటైతుల్లి అష్టోత్తరం లతో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల నుండి అయ్యప్పస్వామి మాల ధారులు. విచ్చేసి స్వామి కృపలో ఆసిన్నులయ్యారు. స్వామి వారి అంబలం, పడిపూజ, ప్రత్యేక నామస్మరణతో గ్రామంలో స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోష విస్తరించింది. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్పస్వామి మాలదారులకు బిక్ష ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో మాలదారులు పతి నాయుడు, మేకల మహేష్, బడా వినోద్, డీజే వినోద్, నాగరాజు, సిద్దు, సోము, అంజి, బోనేపల్లి శ్రీరాములు, లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వైయస్సార్సీపి పార్టీలను వీడి పలువురు టిడిపిలో చేరిక..



**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మరియు వైఎస్ఆర్సిపి, పార్టీకి చెందిన పలు కుటుంబాలు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది.రెండు పార్టీలలోనుండి తెలుగుదేశం పార్టీలోకి చేరిన వారిని ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ,లు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది.ఈ సందర్భంగా తెదేపాలో చేరిన పలువురు మాట్లాడుతూ మేము కాంగ్రెస్ మరియు వైఎస్ఆర్సిపి పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి ప్రధాన కారణం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మడకశిర నియోజక వర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఇరువురు నియోజకవర్గం అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం అభివృద్ధి పథకాలు తీసుకువచ్చి విశ్వాసం మరియు నిజాయితీతో పరిపాలన సాగిస్తున్నారని ఎక్కడో మారుమూల ప్రదేశం అయినా మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఒక గొప్ప నాయకుడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,ఆయన అడుగుజాడల్లో ఆయన మీద విశ్వాసం కలిగి ఉండడంతో పాటు మా వంతు సాయంగా పార్టీకి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ ఉపాధ్యాయ క్రికెట్ పోటీలలో ముదిగుబ్బ విజయం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ధర్మవరం ఆర్డిటి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల డివిజన్ క్రికెట్ మ్యాచ్లో శనివారం ముదిగుబ్బ జట్టువిజయం సాధించింది. డిజైన్ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలలో ఏడు జట్లు తెలపడనుండగా మొదటి రోజున ముదిగుబ్బ, కనగానపల్లి జట్ల మధ్య నిర్వహించిన మ్యాచ్లో ముదిగుబ్బ ఉపాధ్యా యుల జట్టు విజేతగా నిలిచింది. 12 ఓవర్ల మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన కనగానిపల్లి చెట్టు 113 పరుగు చేయగా ముదిగుబ్బ జట్టు ఇంకనూ నాలుగు బాలు మిగిలి ఉండగా 114 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెన్ గా దిగిన ముదిగుబ్బ ఉపాధ్యాయ జట్టు కెప్టెన్ వినోద్ కుమార్ 50 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్, ముదిగుబ్బ విద్యా శాఖ అధికారి రమణప్ప, తాడిమర్రి ఎంఈఓ వెంకటేశులు, బత్తలపల్లి ఎంఈఓ సుధాకర్ నాయక్, పీడీలు రఘునాథ్ రావు, అంజన్న, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇప్పిస్తామని మోసాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్, అర్బన్ పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని, ఇళ్లకు పట్టాలను రెవెన్యూ అధికారులతో మాట్లాడి చేయిస్తామని చెప్పి.. అమాయక ప్రజల నుంచి వేల రూపాయలు వసూలు చేసుకుని... నకిలీ పట్టాలు చేయిస్తూ.. సంఘాలు, పార్టీల ముసుగులో పలువురు దళారుల అవతారమెత్తి నట్టేట ముంచుతున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాల పేరుతో నివాసయోగ్యం లేని .. వంక పోరం భూములలో.. పేదలతో గుడిసెలు వేయిస్తూ.. వేల రూపాయలు వసూలు చేసుకుంటున్నారు.కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా తమ జీతాలు సరిపోక.. సంపాదన కోసం.. ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని, పొజిషన్ సర్టిఫికెట్లు చేయిస్తామని .. పేదల నుంచి వేల రూపాయలు డబ్బులు వసూలు చేసుకుని.. గతంలో పనిచేసిన త హసిల్దార్ ల సంతకాలతో పట్టాలి ఇప్పిస్తూ జేబులు నింపుకుంటున్నారు. తీరా రెవిన్యూ రికార్డులలో పట్టాల వివరాలు లేకపోవడంతో నకిలీ పట్టాలని తెలుసుకొని. బాధిత ప్రజలు లబోదిబోమంటున్నారు. అనంతపురం రూరల్, అర్బన్ పరిధిలోని రోజురోజుకు ఇళ్లస్థలాలు, ఇళ్ళ పట్టాల ఇప్పిస్తామనీ కొందరు మోసాలు చేస్తూ పెట్రేగిపోతున్నా.. వాటిని అరికట్టి.. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఆలస్యం, అలసత్వం వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## బకస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే..



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ శనివారం రామగిరి మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను, స్టోర్ ను పరిశీలించి పిల్లలకు తాజా ఆకుకూరలు కూరగాయలతో రుచికరమైన భోజనాన్ని అందించాలని, పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. అనంతరం 1కోటి 25 లక్షల రూాూ నిధులతో నిర్మిస్తున్న నూతన అదనపు భవనాలను పరిశీలించారు. భవన నిర్మాణంలో క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణం కొనసాగించాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

## ఆంజనేయులు స్వామికి ప్రత్యేక పూజలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలం లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాల పాటి దీన్నె ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా ఉదయం నుండి ఆలయ శుద్ధి, అభిషేకాలు, అర్చ నలు, ప్రత్యేక పూజలు తో పాటు దూప దీప నైవేద్యాలను సమర్పించారు. విచ్చేసిన భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించారు. పలు ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపలో పాత్రులయ్యారు. కార్తీక మాస శనివారం సందర్భంగా ఆలయాలు కిటకిటలా డాయి. శ్రీరామ నామ స్మరణతో భక్తాదులు ఆధ్యాత్మికతలో ఆసీనులయ్యారు.

## గంగినాయుడువారి పల్లిలో స్క్రబ్ టైపస్ వ్యాధి నమోదు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :**వైద్యఅధికారుల తప్పిదాల వలన రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మండల కేంద్రంలోని గంగి నాయిని వారి పల్లిలో రెడ్డి బాబు అనే వ్యక్తి రముతో వేల రూపాయలు ఖర్చు చేసిన వ్యాధి నయం కాలేదు వెంటనే బెంగళూరు సంజయ్ ఆసుపత్రికి పోయి తమ వ్యాధిని చూపించుకోవడాంతో వైద్య కేంద్రంలో సబ్ టైపస్ వ్యాధి సోకినట్లు శనివారం నిర్ధారణ అయినట్లు స్థానిక ప్రభుత్వ అధికారి ఆనంద వర్ధన్ తన సిబ్బందితో కలిసి వ్యాధిపై అవగాహన ప్రజలకు కల్పించారు. వ్యాధి లక్షణాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగలక్ష్మి, సూపర్వైజర్ మహే శ్వర్ రెడ్డి, సిబ్బంది ఆదినారాయణ, రమేష్ రెడ్డి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికునికి ఎన్నారై ఆర్థిక సాయం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని ఎం.అగ్రహారంకి చెందిన కల్లుగీత కార్మికుడు ఆంజనేయులు చెట్టుపై నుండి పడి తిరుపతి లో చికిత్స పొందుతున్నారు. కల్లు గీత కార్మికుని ఆరోగ్య పరిస్థితిని పత్రికలు ద్వారా తెలుసున్న మాజి కన్వీనర్ దాదెం వెంకట శివారెడ్డి కుమారుడు అమెరికాలో నివసిస్తున్న ప్రముఖ ఎన్నారై దాదేం బయప రెడ్డి వారి చికిత్స కొరకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. ఆ మొత్తాన్ని గ్రామ సర్పంచ్ ద్వారా వారి కుటుంబసభ్యులుకు అందించారు. కల్లుగీత కార్మికుడుకు అండగా నిలిచి సాయం అందించిన దాదేం బయపరెడ్డికి కల్లు గీత కార్మిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కనుబడుట లేదు



**పరిగి మేజర్ న్యూస్ :**పైన ఫోటోలో ఉన్న చిన్నారి పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం ధనాపురం కురుబ కార్తీక్ (14) శుక్రవారం రాత్రి 7గంటల 30నిముషాలకు ఇంటి నుంచి వెళ్ళిపోయాడు శనివారం పరిగి పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని ఎస్ఐ రంగడుయాదవ్ తెలిపారు.

## ఆనాథలైన చిన్నారులకు అండగా హిందూపురం ఎంపీ



**పరిగి మేజర్ న్యూస్:** పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్య కర్త భజంత్రి గోపాల్ ఇటీవల గుండే పోటుతో మరణించగా మరియు ఎనిమిది సంవత్సరాల క్రితం భార్య కూడా మరణించగా అనాథలైన ఇద్దరి పిల్లలను శనివారం పరామర్శించి అధైర్యపడకండి అన్ని విధాల అండగా ఉంటాం అని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారధి. ఈ కార్యక్రమంలో ధనాపురం శ్రీనివాస్ రెడ్డి శేఖర్ నాయకులు తదితరులు.

## విశ్వశాంతి కోసం పాదయాత్ర



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :**విశ్వశాంతి కోసం 9 రాష్ట్రాలలో పాద యాత్ర చేస్తున్నారని లక్ష్మీపతి స్వామిజీ పేర్కొన్నారు. స్వస్థలమైన ఉడిపికి తిరుగు ప్రయాణంలో భాగంగా శనివారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధా నానికి శనివారం స్వామిజీ చేరుకుని అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో పూజలు నిర్వహించి అనంతరం మాల ధారణ భక్తులకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. విశ్వశాంతి కోసం 2017 నుండి 9 రాష్ట్రాలలో పాదయాత్ర చేసి తిరిగి ఉడిపి కి తిరుగు ప్రయాణం 15 రోజులకు ముగిస్తారని తెలిపారు.

# ఆసుపత్రిలో ఉద్రిక్తత

## వర్కర్లు కాంట్రాక్టర్ మధ్య వాగ్వివాదం

**వర్కర్లను దూషించడంతో తీవ్ర ఉద్రిక్తత కాంట్రాక్టర్ పై దాడికి పాల్పడిన వర్కర్లు పరుగో పరుగు తీసిన కాంట్రాక్టర్ అధికారులు ఎంపీ చెప్పిన వినని పరిస్థితి**





**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 13**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్ల వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. శానిటేషన్ వర్కర్లను కాంట్రాక్టర్ కు సంబంధించిన వ్యక్తి దూషించడంతో ఒక్కసారిగా ఆగ్రహం పెల్లుబుకింది. శానిటేషన్ వర్కర్లను విధులలోకి తీసుకునేదే లేదంటూ కావాలంటే చచ్చిపోండి అని ఎలా చెబుతారు అంటూ ఒక్కసారిగా వర్కర్లు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. వారికి ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. అనంతరం మాట్లాడేందుకు వచ్చిన ఉన్నతాధికారులు విషయాన్ని పూర్తి చేయకుండా సందిగ్ధంలో పెట్టారు. దీంతో పరిస్థితి గందరగోళంగా మారింది. ఏకంగా కాంట్రాక్టర్కు సంబంధించిన సాయి తేజ తో పాటు హరి అనే వ్యక్తిపై దాడికి వర్కర్లు పాల్పడ్డారు. దీంతో వారు వారికి అనుగుణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులు పరుగో పరుగు తీశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత 15 ఏళ్ల నుంచి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నామని కోవిడ్ సమయంలో కూడా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కాంట్రాక్టర్ తమను విధులకు హాజరు కావద్దని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రస్తుతం ఎవరికీ జీతాలు చెల్లిస్తారని అడగగా, తాము ఒక నెల 15 మందికి జీతాలను చెల్లించామని చెప్పారు. విధులు నిర్వహిస్తున్నది తామయితే ఇతరులకు ఎలా వేస్తారంటూ వారు ప్రశ్నించారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతంగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని రోజుల నుంచి వ్యవహారం అత్యంత దౌర్భాగ్యంగా తయారయింది. కనీస బాధ్యతలను నిర్వహించకుండా ఇష్టానుసారంగా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీ చెప్పిన వినని పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్లు సూపర్వైజర్ల మధ్య వనసాగుతున్న వ్యవహారంపై ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సంబంధిత కాంట్రాక్టర్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. శానిటేషన్ వర్కర్లకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని అన్నారు. కానీ వారి మాట కూడా వినని పరిస్థితి నెలకొంది. ఆయన సంబంధిత కాంట్రాక్టర్ తో ఫోన్లో మాట్లాడిన అనంతరం మధ్యాహ్నం కు మరో వర్గానికి సంబంధించిన కార్మికులను ప్రస్తుత కాంట్రాక్టర్ విధులలోకి తీసుకునేందుకు పెద్ద ఎత్తున చొరవ చూపారు. ఎంపీ మాట అంటే లెక్క లేదా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెండుగా విడిపోయిన కార్మిక సంఘాలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్మికుల పక్షాన పోరాడుతామని చెబుతున్న కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను రెండు విభాగాలుగా విడదీశారు. ఒక కార్మిక వర్గానికి సంబంధించిన వారు మరో కార్మిక వర్గానికి సంబంధించిన వారికి పూర్తి మద్దతును తెలుపుతున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గందరగోళమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్యం కంటే ఇక్కడ జరుగుతున్న రాజకీయ వ్యవహారాలతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు కూడా ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రాజకీయాలకు కేంద్రంగా మారింది. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నిత్యం ఘర్షణలు కొట్లాటలు అవినీతి ఆరోపణలతో పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## వివిధ రాష్ట్రాల్లోని మేయర్ల కలయికతో సరికొత్త అంశాలకు వేదిక

**జగన్ ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ పై ప్రశంసల జల్లులు అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం**



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 13** భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినటువంటి మేయర్లు ఆయా ప్రాంతాల్లో చేపట్టినటువంటి పనులు, చేపట్టబోతున్నటువంటి అంశాలు చర్చించడంతో సరికొత్త అంశాలకు మేయర్ల సమావేశం వేదికగా మారిందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం తెలిపారు. గుజరాత్ లోని సూరత్ లో రెండు రోజులపాటు జరుగుతున్న అఖిలభారత 116వ మేయర్ల సదస్సులో అనంతపురం మేయర్ వసీం పాల్గొని మాట్లాడారు. సూరత్ లోని మేయర్ల సదస్సులో జరుగుతున్న విషయాలను మేయర్ తెలియజేశారు. సూరత్ లో జరుగుతున్నటువంటి అఖిల భారత మేయర్ల సమావేశానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు అన్నారు. మేయర్ల పదవీకాలంతోపాటు పార్టీలకు అతీతంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నగరాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వల్ల తనకు మేయర్ గా అవకాశం రావడంతో అనంతపురం నగరం అభివృద్ధికి శ్రీకారం చుట్టడం తో పాటు పలు ప్రాంతాల్లో, దేశాల్లో జరిగినటువంటి మేయర్ల సమావేశానికి హాజరు కావడానికి అవకాశం వచ్చిందన్నారు. రష్యాలోని బ్రిక్స్ మేయర్ల సదస్సుకు, ఇరాన్,సౌత్ కొరియా, ఢిల్లీ, ముంబై, హర్యానా,కేరళ రాష్ట్రాల్లో జరిగినటువంటి సదస్సులో పాల్గొనడానికి నాకు అవకాశం వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి సచివాలయ వ్యవస్థ గురించి వివరించగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మేయర్లు చాలా మంచి నిర్ణయమని ప్రశంసించడంతోపాటు చాలా ఆసక్తిగా తెలుసుకున్నారన్నారు. మా రాష్ట్రాల్లో కూడా సచివాలయ వ్యవస్థ ఉంటే బాగుంటుందని ఆయా ప్రాంతాల్లోని మేయర్లు తెలిపారు అన్నారు. అదేవిధంగా నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలు అభివృద్ధి, అర్బన్ హెల్త్ సెంటర్లు, ఆర్.బి.కె కేంద్రాల గురించి వివరించామన్నారు. అర్హత ప్రామాణికంగా డిబిటి ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా పేదల ఖాతాల్లోకి జమ చేయడం ఎక్కడ అవినీతికి తావు లేకుండా జరిగినట్లు వివరించామన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి సదస్సును ఇండోర్లో నిర్వహించాలని మేయర్ల సదస్సులో తీర్మానించామన్నారు.



## వైభవంగా శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ కాలభైరవస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా సాగింది. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న స్వయంభు కాలభైరవస్వామి ఆలయంలో శ్రీ మహాకాల భైరవాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సాయంత్రం నుంచి స్వామి వారు రుద్రభైరవ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శునక వాహనంపై పుర్రెల హారాలతో, ఆయుధాలు ధరించి భీకరుడైన భైరవుడు చూసేందుకు ఒకింత భయం గొల్పేలా కనిపించారు. పూజారి ధనుంజయఆచారి స్వామి వారికి రుద్రభైరవ అలంకారం చేయడంతో పాటు మద్యం, గారెలు, ఇతర తినుబండారాలను నైవేద్యంగా సమర్పించారు. స్వామి రుద్రభైరవ అలంకారంలో ఉన్నందున పగటి పూట దర్శనం నిలిపివేశారు. సాయంత్రం సూర్యాస్తమయం తరువాత స్వామి భీకురుడై దర్శనమిచ్చారు. ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఈ అలంకారంలో స్వామి వారి దర్శనం ఉంటుందని పూజారి ధనుంజయఆచారి తెలిపారు. గోదారంగనాథ మహిళా మండలి సభ్యులు శివుని పాటలకు కోలాటలతో నృత్య ప్రదర్శన నిర్వహించారు. వారి నృత్యాలు భక్తుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. కాలభైరవ ఉత్సవ విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఉంచి పుర వీధుల్లో ఊరేగించారు. రథం ముందు గురవయ్యలు నృత్యాలు, చిన్నారుల కోలాట ప్రదర్శనలు చేస్తూ ముందుకు సాగారు. ధర్మవరం పురవీధుల్లో కాలభైరవున్ని కీర్తిస్తూ వారు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. రథం పై విహరిస్తున్న భైరవున్ని పుర ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవముత్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు ధీర్చారు. సతీ సమేత స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి తదుపరి స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్ రామకృష్ణ, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దండా వెంకటేశులు, ప్రకాష్, నరసింహులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116



## కుక్కల బారి నుండి పిల్లలను కాపాడండి.. సిపిఎం

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణం లోని నిజాంవలి కాలనీ లో కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రైవే ట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాసిన్ అనే ఐదు సంవత్సరాల అబ్బాయిని సిపిఎం నాయకులు జి ఎల్ నరసింహులు, బాబ్ జాన్, ముస్తాక్ అలీ, రామ్మోహన్, ఆంజనేయులు పరామర్శించారు. ఇటీవల కాలంలో పట్ట ణంలో కుక్కల బెడద పెరిగిపోవడం, దాడులు పెరిగాయి. దీంతో చాలామంది పిల్లలు కుక్క కాటుకు గురవుతున్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉండటంపై పత్రికల్లో వార్తా కథనాలు ప్రసారమవుతున్న ప్పటికీ కదిరి మున్సిపల్ అధికారులు కుక్కల పట్టివేతకు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం మూలంగానే ఈరోజు యాసిన్ అనే చిన్న పిల్లాడు కుక్కల దాడిలో తీవ్రంగా గాయాలు పాలయ్యాడన్నారు. ఈ సంఘటన చూసిన మున్సిపల్ అధి కారులు స్పందించాలని కుక్కల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు.



# పేదల పక్షపాతి నీలం రాజశేఖర్ రెడ్డి

### 31 వ వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పరితపించి .. ఆ వర్గాలకు పక్షపాతిగా నిలిచిన మహనీయులు కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ కొనియాడారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి 31వ వర్ధంతిని శనివారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్ ,జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి హాజరై నీలం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగదీష్ మాట్లాడుతూ బెనారస్ విశ్వవిద్యాలయంలో చదువుకున్న కాలంలోనే నీలం రాజశేఖర్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితులై అనంతపురంలోని సొంతూరు ఇల్లూరు గ్రామానికి విచ్చేసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు సాగిస్తూనే సిపిఐ గ్రామ శాఖను ఏర్పాటు చేశారన్నారు. అక్కడ నుంచి సదాశివన్ , వీకే ఆదినారాయణ రెడ్డితో కలిసి సిపిఐ పార్టీని జిల్లాలో నిర్మాణంకు విశేషంగా కృషి చేశారని తెలిపారు. పార్టీ నిర్బంధ కాలంలో రాజశేఖర్ రెడ్డి , సతీమణి లీలావతమ్మ అజ్ఞాతంలో ఉండి ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. పేదలకు వేల ఎకరాల సొంత భూములను దానం చేసిన చరిత్ర నీలం రాజశేఖర్ రెడ్డి కి ఉందని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరు అయిన నీలం రాజశేఖర్ రెడ్డి ... పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి ఎంతోమంది కార్యకర్తలను రాజకీయంగా సైతాంతికంగా తయారు చేయడంలో కీలకపాత్ర వహించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయానికి తన సొంత భూమిని దారా దత్తం చేశారనీ, రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో .. నేటి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజా ఉద్యమాలను నిర్మించి... పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్ ,సంతోష్ కుల్లాయి స్వామి, నగర సహాయ కార్యదర్శి కృష్ణుడు, నగర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందిన సూర్యనారాయణకు పూర్వ విద్యార్థుల ఘన సన్మానం

**తాడిమరి మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19821983 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు శనివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మండలం బెస్తరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా సన్మానించారు. సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన సందర్భంగా, ఆయన విద్యారంగానికి చేసిన సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఈడిగ రామ్మూర్తి, వై. రమేష్‌బాబు ఆధ్వర్యంలో సూర్యనారాయణకు పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, 198283 విద్యా సంవత్సరంలో సూర్యనారాయణ గణితంలో స్కూల్ ఫస్ట్ గా నిలిచి, ఆ తర్వాత ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన క్రమశిక్షణ, బోధన పట్ల నిబద్ధత, విద్యార్థుల భవిష్యత్తుపై చూపిన శ్రద్ధ వల్లే ఈ అవార్డు సాధ్యమైందని



పేర్కొన్నారు. అలాగే అదే పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కిష్టప్పను కూడా ఈ కార్యక్రమంలో శాలువా కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. విద్యార్థులకు ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగరాజయ్య, చంద్రశేఖర్, రామ్మూర్తి, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఓబిరెడ్డి, గోపాల్ రెడ్డి, రామాంజనేయులు, వెంకట్ నాయుడు, వెంకటరాముడు, చింతలయ్య, కాటమయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల నుంచి ఇలాంటి గౌరవం లభించడం తమకు ఎంతో సంతోషాన్ని, మరింత బాధ్యతను కలిగిస్తోందని తెలిపారు.

# షెడ్యూల్ కులాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడుతా

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఎం రాజు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతీయ దళిత సాహిత్య అకాడమీ సంస్థ నుంచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకోవడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు మాదిగ తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు మాదిగ శనివారం విలేకరులతో మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా భారతీయ దళిత సాహిత్య అకాడమీ అనే సంస్థ ఆంధ్రప్రదేశ్ లో కొనసాగిన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన దండోరా ప్రజాస్వామ్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకు తనను డాక్టర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ అనే సంస్థను బాబు జగ్జీవన్ రామ్, ఆయన అనుచరులు సుమనాక్షర్ 1984 లో స్థాపించినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాలు తెగలు, వెనుకబడిన కులాల రచయితలు, కవులు, కళాకారులకు అదేవిధంగా పేద వర్గాలకు స్వచ్ఛందంగా సేవలందించే సంఘ సేవకులకు గుర్తింపునిస్తూ బుద్ధుని పేరుతో అంబేద్కర్, జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే సాహితీ పురస్కారాలు ప్రతిఏటా అర్హత కలిగిన వారిని



గుర్తించి, అలాంటి వారికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డుతో సత్కరిస్తున్నట్లు ఎం రాజు మాదిగ గుర్తు చేశారు. గడిచిన మూడు దశాబ్దాలుగా ఏపీలో కొనసాగిన షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల ఉప కులాల వర్గీకరణ కోసం జరిగిన దండోరా ప్రజాస్వామ్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించినందుకు నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఢిల్లీ కేంద్రంగా భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు సుమనాక్షర్ చేతుల మీదుగా డిసెంబర్ 12వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డును అందుకోవడం తన పూర్వజన్మ సుకృతం అని భావిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు మాదిగ తెలిపారు . నేషనల్ అవార్డుకు ఎంపిక చేసిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ సంస్థ కు రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎం రాజు మాదిగ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు.

## ఐర్లాండ్‌లో జగనన్న పుట్టినరోజు వేడుకలు విజయవంతం

### ప్రతి హామీని ఆచరణలో పెట్టిన నాయకుడు జగనన్న వైసీపీ ఎన్నారై కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం ఆధ్వర్యంలో ఐర్లాండ్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐర్లాండ్‌లో నివసిస్తున్న వైఎస్సార్సీపీ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎన్ఆర్ఐ విభాగం గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ జగనన్నను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, నిజాయితీ, నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడిగా అభివర్ణించారు. ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలతో చేసిన మాటగా భావించి, అధికారంలో ఉన్న కాలంలో ప్రతి హామీని అమలు చేసిన నాయకుడు జగనన్న అని పేర్కొన్నారు. జగనన్న పాలనలో ప్రజల ఇంటి ముంగిటకే పాలన చేరిందని, గ్రామ , వార్డు సచివాలయాలు, ఆర్బీకేలు,



వైఎస్సార్ ఆరోగ్య క్లినిక్స్ వంటి ప్రజా ఆస్తులు నిర్మించబడినట్లు తెలిపారు. అలాగే ఆరోగ్యం, విద్య రంగాల్లో చారిత్రక సంస్కరణలు అమలయ్యాయని, పారదర్శక పాలనతో రాష్ట్రం ఆర్థికంగా ముందుకు సాగిందని వివరించారు. తప్పుడు ప్రచారాలను ఎదుర్కొనేందుకు ఎన్ఆర్ఐలు సోషల్ మీడియా, ఓ ర్ మ్,ఎస్ ఈ ఓ వంటి డిజిటల్ వేదికలను సమర్థంగా వినియోగిస్తూ సత్యాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఐర్లాండ్ వైఎస్సార్సీపీ బృందం చూపిన ఐక్యత, నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కేవలం ఒకరోజు పుట్టినరోజు వేడుక మాత్రమే కాదని, ప్రజల నమ్మకం, నిజాయితీపై ఆధారపడి ముందుకు సాగే ఒక ఉద్యమమని ఆలూరు సాంబశివారెడ్డి స్పష్టం చేశారు.

## 15న వైఎస్ఆర్ సిపి తలపెట్టిన బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో తలపెట్టిన భారీ బైక్ ర్యాలీకి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు, విద్యార్థులు, యువత తరలివచ్చి జయప్రదం చేయాలని వైయస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో పేదలకు, సామాన్య ప్రజలకు ఆధునాతన వైద్య కళాశాలలు వాటి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో, కేంద్రం అనుమతితో 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను ఏర్పాటు చేసేందుకు సంకల్పించిందని, అందులో దాదాపు 7 కళాశాలలు గత ప్రభుత్వంలోనే పూర్తయ్యాయ న్నారు. మిగిలిన వాటిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం



చేయాలని చూడటం వల్ల పేద , మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు కోట్లాది రూపాయల ఫీజులు కట్టలేక వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కళాశాలలను ప్రైవేట్ వారికి అప్పగించే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని, వాటిని ప్రభుత్వ యాజమాన్యంలోనే కొనసాగించాలని బాకే హబీబుల్లా డిమాండ్ చేశారు. ఈ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ, రాష్ట్ర గవర్నర్ కు విన్నవించే కోటి సంతకాల ప్రతులను పంపే ఉద్యమంలో భాగంగా అనంతపురం జిల్లాలో నిర్వహించే బైకు ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు సమిష్టిగా కృషి చేసి పార్టీ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శేషయ్య గారి పల్లి తండా, డబురువారిపల్లి, అల్లాపల్లి, తంగేడు గుంట పంచాయతీలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉంటే గ్రామాల్లో వైకాపా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములై 2029 లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలి అందుకు పార్టీ శ్రేణులంతా పార్టీ కోసం నిరంతరం పని చేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మీకు నేను అందుబాటులో ఉండి అండగా ఉంటామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను గ్రామాల్లో ఎండగట్టాల న్నారు. అధిష్టానం ఏ పిలుపునిచ్చిన అందరూ పార్టీ కోసం బాధ్యతగా పని చేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పార్టీ ఆదేశాల మేరకు నాయకత్వాన్ని బలోపేతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్ భాష, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, సర్పంచులు జగన్మోహన్ చౌదరి, రఫీ, వీరభద్ర, నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, నాయకులు రంగారెడ్డి, సతీష్ రెడ్డి, మధు, ఆంజనేయులు తో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుత దాడి... 3 పొట్టేళ్ల మృతి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణం జీఐసీ కాలనీలో శనివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో చిరుతదాడి జరిగింది. ఈ ఘటనలో రైతు వెంకటేశ్ కు చెందిన మూడు పొట్టేళ్లు మృతి చెందాయి. ఈ దాడి కారణంగా రైతుకు సుమారు రూ.1 లక్ష 20 వేల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. సమాచారం అందుకున్న వెంటనే పశు వైద్యాధికారి జాహ్నవి, డిప్యూటీ రేంజర్ చాంప్లా నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాహుల్ ఘటనాస్థలాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు ప్రభుత్వం తరపున రైతుకు పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.చిరుత సంచారం నేపథ్యంలో జీఐసీ కాలనీతో పాటు పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిం చారు.ఈ ఘటనను పరిశీలించిన వారిలో టిడిపి నాయకులు శ్రీరాములు, బాబుల్ రెడ్డి త్రివేంద్ర, బండా నూర్, షౌకత్, షమూ న్, శివా నాయక్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కు వినతిపత్రం అందించిన వైస్సార్ విద్యార్థి విభాగం



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం ఆర్డీఓ మహేష్ సార్ గారికి వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అమరనాథ్ రెడ్డి వినతిపత్రం ద్వారా తెలియజేయడం ఏమిటనగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.7,800కోట్లు వెంటనే విడుదల చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా వైయస్ఆర్ విద్యార్థి విభాగం విజ్ఞప్తి రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు అందని కారణంగా విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ఎనిమిది క్వార్టర్స్ ఫీజులు రూ.7,800 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయాలి. అందులో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.5,600 కోట్లు, స్కాలర్ షిప్ బకాయిలు రూ.2,200 కోట్లు చెల్లించాలి.ఫీజులు మంజూరు చేయని కారణంగా ఉన్నత విద్యనభ్యసిస్తున్న లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను తప్పనిసరిగా ఫీజులు చెల్లించాలని బలవంతం చేస్తున్నాయి. ప్రభుత్వం మా కళాశాలలకు ఫీజులు విడుదల చేసిన తర్వాత వాటిని మీకు అందజేస్తాము, ఈలోపు కోర్సు ఫీజు మొత్తం కట్టాల్సిందే అని యాజమాన్యాలు, సెమిస్టర్ పరీక్షలు, హాల్ టికెట్ ల సమయాల్లో ఫీజుల కోసం యాజమాన్యాల వేధింపులు తట్టుకోలేక పరీక్షలకి హాజరుకాలేని దుస్థితి రాష్ట్రంలో ఉన్నది. విద్యార్థుల్ని ఫీజుల కోసం వేధించొద్దు అని ప్రభుత్వం యాజమాన్యాలకి నామమాత్రంగా లేఖలు పంపించింది. అయినా అది అమలు జరగలేదు. ఫీజులు సమయానికే పూర్తి స్థాయిలో అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తల్లుల ఖాతాల్లోకి కాకుండా ఆరు నెలలకోసారి కళాశాలల ఖాతాల్లోకి విడుదల చేస్తామని చెప్పింది. ఇంతవరకూ ఫీజుల్ని చెల్లించలేదు. రాష్ట్రంలో తల్లిదండ్రులు తమ పిల్లల కళాశాల ఫీజుల్ని చెల్లించేందుకు అప్పులు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఫీజులు అందని కారణంగా కోర్సుల్ని మధ్యలోనే ఆపేసి పార్ట్ టైం ఉద్యోగాలకి విద్యార్థులు వెళ్ళిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పూర్తి ఫీజుల్ని చెల్లించాలి. రూ.7,800 కోట్లు ఫీజుల్ని తక్షణమే విడుదల చేయాలి. ఫీజుల కోసం విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రభుత్వం వెంటనే తొలగించాలని వైయస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం మీకు విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో వైస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ప్రవీణ్ రాయల్, చైతన్య రెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కలిసిన వడ్డెర యువకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ఇటీవల ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్గా ఎంపికైన వడ్డే వెంకట్ ను శనివారం మండలంలోని వడ్డెర సంఘం యువ నాయ కులు చైర్మన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఘనంగా సన్మానిం చారు. కూటమి ప్రభుత్వంలో వడ్డెర్లకు పెద్దపీట వేయడం ఆనందదాయకమ న్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కుంచపు శ్రీనివాసులు, ఆంజనేయులు సాయి రాం, అంజి, బిజెపి మండల కార్యదర్శి వీరాంజి తోపాటు పలువురున్నారు.



# సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను... జయప్రదం చేయండి విశాఖపట్నం కేంద్రంగా డిసెంబర్ 31నుంచి జనవరి 4వ తేదీ వరకు మహాసభలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధంగా వ్యవహరించడం దుర్మార్గపు చర్యగా, కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సిఐటియు హమాలీ యూనియన్, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26,000లుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పంచాయితీ కార్మికులు పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు కు అధికారులు, పాలకులు ముందుకు రావడంలేదని వాపోయారు. కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేసేవరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం కింద 200 రోజులు పనులు కల్పించి, రూ.600ల వేతనం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు టి. గోపాల్, బి. గోవిందు, జె. ఓబులేసు, ఎం. నాగేంద్ర, ఎం. గోవిందు, టి. సంజప్ప, కౌలు రైతు సంఘం నియోజకవర్గ నాయకులు వెంకటేశులు, సుంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మండల పూజకు పెయ్యాల శివారెడ్డి విరాళం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డు వద్ద వున్నా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ మండల పూజా కార్యక్రమానికి గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెయ్యాలా శివారెడ్డి 101016 రూపాయలు అలాగే అన్నదాన కార్యక్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యాన్ని శనివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ నెల 21న ఆదివారం 17వ మండల పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గత తొమిది సంవత్సరాలుగా మండల పూజా కార్యక్రమానికి పెయ్యాల శివారెడ్డి కుటుంబ సభ్యులు విరాళాన్ని అందజేస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నా వారికి వారి కుటుంబ సభ్యులకి శ్రీ అయ్యప్ప స్వామి ఎల్లవేళలా ఆ కుటుంబానికి ఆశీస్సులు అందజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పి వి శివారెడ్డిని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుశ్శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీవీ శివారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మాణం శ్రీకారం చేపట్టినందున ఆలయ నిర్మాణానికి కూడా ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన కమిటీ సభ్యులకు తెలిపారు. అలాగే కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ ఈ ఆలయ నిర్మాణానికి తోడ్పాటు కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు స్వామి, కమిటీ సభ్యులు గుమ్మయ్య గారి పల్లి ఈశ్వర్ రెడ్డి స్వామి, రాజశేఖర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, రంగనాథ్,ఆలయ అకౌంటెంట్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు బిక్ష

### అన్నదానం చేస్తున్న 6 మంది మిత్రులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వాములకు అన్నదానాను మిత్రులు,కుల మతాలకు అతీతంగా ఆరు మంది మిత్రులు కలిసి గత 4 ఏళ్ల నుండి ఈ అన్నదానం చేస్తున్నారు. శనివారం అక్కమ్మ కొండ వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమందేపల్లి కి చెందిన నారాయణ స్వామి,చాంద్ బాషా, షబ్బీర్, మంజు, మున్నా,చిరంజీవి అనే మిత్రులు అయ్యప్పలకు ఈ ఆనందం చేశారు. తమకు బిక్ష పెట్టించినఅన్నదాతలు, వారి కుటుంబం బాగుండాలని అయ్య ప్పలు దాతలను దీవించి బిక్ష చేశారు.

# ఉన్నత పాఠశాల విద్యార్థుల విహార యాత్ర



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీఎం శ్రీ ఎక్స్పోషర్ విహార యాత్రకు ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ ఆధ్వర్యంలో తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల లోని 64 విద్యార్థుల ను పుట్టపర్తి పెనుగొండ లేపాక్షి పర్యాటక కేంద్రాలకు విద్యార్థులను విహారయాత్ర కొరకు తీసుకొని వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. ఈ విహార యాత్రలో ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోశ్రీ అయ్యప్ప స్వామి శోభాయాత్ర అయ్యప్ప స్వామి గుడి దగ్గర నుంచి రథోత్సవం బయలుదేరి కోలాటం మధ్య చెక్కభజనలు గ్రామంలో భక్తాదుల నడుమ స్వామి పురవీధుల గుండా పెద్ద ఎత్తున నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం, స్వామి తీర్థ ప్రసాదం భక్తులకు అందజే శారు. ఈ కార్యక్ర మంలో గురుస్వామి రఘునాథ రామ్మోహన్, జగదీశ్వర్ రెడ్డి, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ పత్రాలను ఈనెల 15 న జిల్లా కేంద్రానికి!

### మండలంలోని వైకాపాశ్రేణులు తరలిరండి



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈనెల 15న పుట్టపర్తికి కోటి సంతకాల ప్రతులను జిల్లా కేంద్రానికి అందించేందుకు తరలిరావాలని అమరాపురం వైకాపా నాయకులు, స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆర్ ఈరన్న పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ మంత్రిఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా మండల పరిధిలో కోటి సంతకాల కార్యక్రమంలో చురుగ్గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని దిగ్విజవంతం చేసినందుకు ప్రతి ఒక్క కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు ఎంపీపీ ఈరన్న తెలియజేశారు.జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భారీ ర్యాలీలో మండలంలోని రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి నాయకులు అమరాపురం మండలంలోని 11 పంచాయతీల కన్వీనర్లు, పంచాయతీల కార్యవర్గ సభ్యులు, పంచాయతీల ఇన్చార్జీలు, వైస్ ఎంపీపీలు, వైయస్సార్ ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీలలో ఉన్న అనుబంధ కమిటీ అధ్యక్షులు కమిటీ కార్యవర్గ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవ్వాలని కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంగన్వాడి కార్యకర్తలకు 5 జి మొబైల్స్, ప్రమోషన్ పత్రాలు అందజేత



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం లో పిడి ప్రమీల ఆధ్వర్యంలో ,సి డి పి ఓ వరలక్ష్మి అధ్యక్షతన 5 జి మొబైల్స్ , మినీ అంగన్వాడి కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్స్ ఆర్డర్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా హిందూపురం మున్సిపల్ చైర్మన్ రమేష్ ,ఎమ్మెల్యే పిఏ వీరయ్య , శ్రీనివాసులు , బాలాజీ ,పూలకుంట సర్పంచ్ మంజునాథ్ ,నాయకులు , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ శ్రీలక్ష్మి, అనిత, సరస్వతి, సునీత , అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైవ్ జి మొబైల్స్ ,మినీ అంగన్వాడి కార్యకర్తల నుంచి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా ప్రమోషన్ కల్పించిన కూటమి ప్రభుత్వానికి, ఐసిడిఎస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ గా టిప్పు సల్మాన్ ఖాన్ ఎంపిక



**హిందూపురం మేజర్ న్యూస్:-** వైసీపీ సమన్వయకర్త దీపిక సహకారంతో పార్టీ అధిష్టానం వైసిపి జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రటరీగా టిప్పు సల్మాన్ ఖాన్ ను నియామకం చేశారు,ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుండి ఎంతో క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషిచేసిన టిప్పుసల్మాన్ ఖాన్ ను గుర్తించి జిల్లా స్థాయిలో పదవి ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు,వైసిపి జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ గా నియామకానికి సహాయ సహకారాలు అందించిన సమన్వయకర్త దీపికా కు, అధిష్టానం పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆశయ సాధన కోసం వైసీపీ సమన్వయకర్త దీపిక సూచన మేరకు పార్టీ బలో పేతానికి తమ వంతు కృషి చేస్తానని టిప్పు సల్మాన్ ఖాన్ తెలిపారు.

## హిందూ ఆత్మీయ సమ్మేళనం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని దిమ్మగుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం హిందూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమానికి కడప జిల్లా అచలానంద ఆశ్రమం పీఠాధిపతి వి రిజానంద తీర్థ మహాస్వామి హాజరవుతున్నారు కావున హిందూ బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

## కార్మికులకు అన్యాయం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తాం

సాకే హరి



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 13** ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని పారిశుద్ధ కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తే ఆందోళనలతో తగిన బుద్ధి చెబుతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి హెచ్చరించారు. శనివారం ఆస్పత్రి ప్రాంగణంలో సూపర్వైజర్లు,పారిశుద్ధ్య కార్మికులను తొలగించాలనుకోవడం అన్యాయమని కార్మిక,కుల, ప్రజా సంఘాలతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. పద్మావతి క్లీనింగ్ ఏజెన్సీ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని పారిశుద్ధ్య కార్మికులు 35మంది సూపర్వైజర్లు 22 మందిని అర్ధాంతరంగా తొలగించాలనుకోవడం మంచిది కాదన్నారు. ఇప్పటికే కొత్తవారిని కార్మికులుగా చేర్చుకొని డబ్బులు దండుకొన్నారని వాపోయారు. పాతవారిని ఏ ఒక్కరిని తొలగించరాదని జిల్లా కలెక్టర్,ఆసుపత్రి సూపర్డెంట్, ఎంపీ,ఎమ్మెల్యే,కాంట్రాక్టర్లను కోరినప్పటికి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్ట్ నిర్వాహకులు మాత్రం కార్మికుల పట్ల అసభ్యకరంగా దురుసుగా వ్యవహరిస్తూ మిమ్మల్ని పనుల నుంచి తొలగించాం మీరు రావద్దండి వస్తే బాగుండదని హెచ్చరికలు చేస్తున్నారు. వేధింపులు అవమానాలు భరించలేక ఉప్పర పద్మావతి అనే పారిశుద్ధ కార్మికురాలు ఏకంగా ఆత్మహత్యయత్నానికి పాల్పడడం బాధాకరమన్నారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లలో కనీస మానవత్వం కరువైందన్నారు. సూపర్వైజర్లకు డిగ్రీ విద్యార్హత తప్పనిసరని కార్మికులకు 50ఏళ్ల వయోపరిమితి విధించడం ఎంతవరకు సమంజసం 15 నుంచి 25ఏళ్లుగా ఆసుపత్రిలో పనిచేసిన వారిని తొలగించాలనుకోవడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పద్మావతి ఏజెన్సీ కార్మిక నియమా నిబంధనలు పేరుతో కార్మికుల పొట్టు కొట్టాలనుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కార్మికుల ఆవేదన,బాధలు అర్థం చేసుకొని ఏ ఒక్క కార్మికుల్ని తొలగించకుండా విధులు కొనసాగించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు నాగేంద్రప్రసాద్,రామిరెడ్డి,మూర్తుజ,నాగమణి,ఏటీఎం నాగరాజు. ఐఎఫ్టియూ జిల్లా కార్యదర్శి సురేష్,యేసు రత్నం,దావీదు,లక్ష్మీనారాయణ,మహేష్. ఎస్సీ,ఎస్టీ జేఏసీ నాయకులు రామకృష్ణ,రమణ,ఆదామ్,సుధాకర్,గోపాల్. ఆపాల్గొన్నారు. అసుపత్రి సూపర్వైజర్లు,కార్మికులు పాల్గొన్నారు.



## నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని బండమీదపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పెద్దగొర్ల నరసింహారెడ్డి మాతృమూర్తి రామలక్ష్మి శనివారం అకస్మికంగా మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ డిసియంయస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరారెడ్డి బండమీదపల్లి గ్రామానికి వెళ్లి రామలక్ష్మి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు. నరసింహారెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ మాజీ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు,శౌరెడ్డి,నారాయణరెడ్డి,పోతురాజుకాలువ నాగప్ప,ఆదిరెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.




## సాయి విజ్ఞాన్ పాఠశాలకి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** హైదరాబాద్ నగరంలోని హైటెక్స్ లో జరిగిన ఈటి టెక్ శ 6వ ఎడిషన్ అవార్డుల బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా అనంతపురం మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డ్ ను పొందింది. పాఠశాల యాజమాన్యమైన ఎం.పి.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు లు కార్యక్రమానికి హాజరై అవార్డును అందుకున్నారు. తమ పాఠశాల స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డ్ పొందినందుకు పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం ఎంతో హర్షం వ్యక్తం చేశారు.

## తంబలహట్టి రోడ్డును పరిశీలించిన జనసేన నాయకులు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 13:** మండల పరిధిలో ఉన్నటువంటి తంబలహట్టి గ్రామానికి చెందిన అంద మహిళల ప్రపంచ టి20 క్రికెట్ కెప్టెన్ దీపిక స్వగ్రామం ఇది. ఈ గ్రామానికి పంచాయతీ కేంద్రమైన హేమవతి నుంచి కానీ, పంచాయతీ పరిధిలో ఉన్న గునేహల్లి నుంచి గాని రహదారులు లేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శుక్రవారం రోజు విజయవాడలో జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను భారతీయ అంద మహిళల క్రికెట్ జట్టు ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంద మహిళల క్రికెట్ కెప్టెన్ టి సి దీపిక మాట్లాడుతూ మడకశిర తాలూకా అమరాపురం మండలం హేమావతి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి తంబాలహట్టి నా స్వగ్రామానికి రహదారులు లేక నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి తెలియజేయడంతో అప్పటికప్పుడే పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. పూర్తి విషయం తెలుసుకున్న టువంటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే రాష్ట్రంలో మంజూరైనటువంటి రోడ్లలో ఈ గ్రామానికి కూడా ఉండడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులకు తెలిపారు. గునెహల్లి నుంచి తంబాలహట్టికి రెండు కోట్లతో మంజూర అయింది. హేమావతి నుంచి తంబాలహట్టికి 3.20 కోట్లతో రోడ్డు మంజూరు అయిందని విషయం తెలుసుకొని వెంటనే పనులను ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. విషయం తెలుసుకున్న టువంటి జనసేన నాయకులు ఈ రోడ్డును పరిశీలించడానికి నియోజకవర్గం నుంచి వచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రంగస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామానికి రోడ్డు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దాసరి డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద కృష్ణ , గుడిబండ మండల కన్వీనర్ మంజునాథ్, మండల ఉపాధ్యక్షుడు శివకుమార్ యాదవ్, అమరాపురం సింగల్ విండో డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ్, మండల జనసేన వైస్ ప్రెసిడెంట్ అనిల్, స్థానిక టిడిపి నాయకుడు రంగస్వామి, జనసేన యశ్వంత్, నాగార్జున, బిజీ హళ్లి ఉదయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల హెచ్చరిక

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రిలోని నల్లబండల పరిశ్రమల యజమానులు, పాత ఇళ్ళను కూల్చుకునే వారికి మున్సిపాలిటీ అధికారులు శనివారం హెచ్చరికలు జారీ చేశారు. బండల పరిశ్రమల నుండి అలాగే ఇళ్లు కూల్చగా వచ్చే వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న కళ్యాణ మండపం ప్రక్కన మాత్రమే పడవేయాలని కమిషనర్ శివరామకృష్ణ కోరారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే పోలీసుల ద్వారా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి

# రాజీమార్గమే రాజమార్గం

## జాతీయ లోక్ అదాలత్‌లో జూనియర్ సివిల్ జడ్జి

**రాయదుర్గం, మేజర్ న్యూస్** అనవసరంగా గొడవలు పడి, కేసుల్లో ఇరుక్కుని, సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోకుండా రాజీమార్గం ఎంచుకుంటే రాజమార్గం ఏర్పడుతుందని జూనియర్ సివిల్ జడ్జి రమ్య అన్నారు. స్థానిక సివిల్ కోర్టు లో శనివారం ఆమె ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 186 కేసులు పరిష్కరించి, రూ. 15 లక్షలు రికవరీ చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో సివిల్ కేసులు 02, ఐపీసీ 38, ఎక్సైజ్ క్రైములు 136, శాండ్ కేసులు 09, పీఎల్సీ 01, ఎస్ టీసీ 01 కేసు పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా రాణించాలి...

- తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త వి.ఆర్ రామిరెడ్డి...

- వాహనాల చట్టంలో డ్రైవింగ్ లైసెన్స్ ముఖ్యమైన అంశం...

- వి.ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగా రాణించాలి అని తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం చట్టరీత్యా నేరం అందువలన పేద ఆటో డ్రైవర్లు డ్రైవర్ లైసెన్స్ లేని కారణంగా పెనాల్టీ ల భారంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. జీవనం గడపడమే కష్టం, వారు సమాజంలో చట్టాలను గౌరవించే విధంగా, ప్రయాణికులకు జవాబుదారీగా, క్రమశిక్షణతో నడుచుకొని ఉండాలన్న ఆశయంతో నా కుమారుడు వి. ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి తో కలిసి పదిమంది ఆటో డ్రైవర్లకు ఉచితముగా డ్రైవింగ్ లైసెన్సులు, యూనిఫామ్ డ్రస్సును పంపిణీ చేసినట్లుతెలిపారు. అలాగే పురుషులతోపాటు మహిళలు కూడా ఆటోడ్రైవర్లుగాస్వయం కృషి తో సమాజంలో రాణించాలన్నదే మా ఆశయం అన్నారు. ఆసక్తిగల మహిళలు ముందుకు వస్తే వారికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటుచేసి మరియు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు డ్రైవింగ్ యూనిఫామ్ కూడా ఉచితంగా ఏర్పాటు చేయగలం అన్నారు. మా యొక్క సేవలు పేదలకు పక్షపాతిగా సేవాభావంతో చేయడం జరుగుతుంది.ఎవరి వలన ఏదో లబ్ధి చేకూరుతుందని ఆశించి ఈ సేవా కార్యక్రమాలు చేయడం లేదు. ముఖ్యంగా యువత సేవ భావాన్ని అలవర్చుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే వాహనాల ఇన్స్పెక్టర్ల పేద ఆటో డ్రైవర్లకు లైసెన్సులు మంజూరు చేసే విషయంలో త్వరగా మంజూరు చేయగలరని ఆశిస్తున్నట్లు కోరారు.

# కళ్యాణదుర్గం లో ఏ.పీ.జే.ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కళ్యాణదుర్గం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణంలోని గెస్ట్ హౌస్ లో ఈరోజు అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లా ఏపీజేఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ జర్నలిస్ట్ ఫోరం) ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రవిచంద్ర , జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించి పాత్రికేయులు సమస్యల్లో ప్రధానమైన ఇంటి పట్టాలు అందరికీ వచ్చే విధంగా మరియు పత్రికల అక్రిడేషన్ కార్డులు , ఆరోగ్య భీమా, జర్నలిస్టుల సమస్యల పట్ల ఏపీజేఎఫ్ అండగా ఉంటామన్నారు. భవిష్యత్తులో పాత్రికేయుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యల్ని ఏపీజేఎఫ్ వారి దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎటువంటి వేతనాలు లేకుండా రాత్రి పగలు కష్టపడుతున్నారని, కనీసం వారికి సొంత ఇల్లు,ఆరోగ్య భీమా ఇవన్నీ ప్రభుత్వం ద్వారా చేకూర్చాలని దానిపై ఏపీజేఎఫ్ గట్టిగా పోరాటం చేస్తున్నామని తెలిపారు



అలాగే అక్రిడేషన్లకు సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలు వర్తించాలని దానిపై ప్రభుత్వం దృష్టికి ఏపీజేఎఫ్ తీసుకువెళ్లిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా జర్నలిస్టులు రూపేష్ ,షఫీ,అస్లాంసాహెబ్,మస్తాన్,సోము,రవికుమార్,అస్లాం,సాబ్ జాన్,మల్లికార్జున,బండి సుధా,వెంకట రమణ, ముబారక్,మహమ్మద్ఇషాక్,రఘు ,వినోద్,వన్నూరుస్వామి,రంగా,మల్లికార్జున, ప్రసాద్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఐక్యతకు క్రికెట్ పోటీలు

## ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ మచ్చా రామలింగారెడ్డిరాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్

**అనంతపురం మేజర్ న్యూస్:** ప్రతినిధి ఉద్యోగుల ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని ఏపీ వెటర్నస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి గౌరవ అతిథిగా యుగంధర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, నిత్యం పనిఒత్తిడిలో ఉన్న ఉద్యోగులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మచ్చా అన్నారు. జిల్లాలోని 20 టీములు ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి పరిణామం అని ఇది ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందని ఇటువంటి పోటీలు నిత్యం నిర్వహించడం ద్వారా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని క్రికెట్



క్రీడ కూడా స్ఫూర్తినిస్తుందని మచ్చా అన్నారు. జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఉద్యోగులకు ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించడం గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నాయని ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ గుంతకల్ రైల్వే జట్టు, కదిరి టీచర్స్ జట్లు మధ్య సెమీఫైనల్ పోటీని మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అంపైర్లు వెంకటేష్ నవీన్ సీనియర్ క్రికెటర్లు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు రేపు ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు తెలిపారు



# ఘనంగా యువనాయకులు ఈశ్వర్ జన్మదిన వేడుకలు..

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి...గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనాయకులు గుమ్మనూరు ఈశ్వర్ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.గుత్తి పట్టణంలో నిర్వహించిన వేడుకల కు విచ్చేసిన గుమ్మనూరు ఈశ్వర్ కు టీడీపీ నాయకులు రాజా . రమేష్ ఆధ్వర్యంలో గుత్తి ఆర్ఎస్ కు చెందిన ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమం లో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..